జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 25, మార్చి 2025 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


# మంచినీటి ఎద్దడి ఉండకూడదు




- ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ప్రజలకు తెలియజేయాలి
- ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ మరణాలు నివారించాలి
- తీవ్ర వడగాలులు వీచే ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు
- పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం
- పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలి, తాగునీరు అందుబాటులో ఉంచాలి
- అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలి, డ్రోన్లతో పర్యవేక్షించాలి
- వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి సమస్య కనిపించకుండా చూడాలని....అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

### పసుగ్రాసం కొరత లేకుండా చర్యలు


ఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు. ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి...వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు నివారించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. మార్కెట్లు, బస్‌స్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.


స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. 2014-19 మధ్య కూడా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం తరుపున మజ్జిగ మిగతా.. 2లో

# కార్మిక శాఖలో 'రెడ్డి'కార్పెట్!

- 'కొసరు బావ'గారిదే హవా
- పేషీలో 'చక్రం' తిప్పుతున్న ఓ ఉద్యోగి
- థర్డ్‌పార్టీ ఏజెన్సీల నుంచి పనుల కేటాయింపుల వరకూ వారిదే హవా
- పోస్టింగులలో వారిదే పెత్తనం
- మంత్రిని తప్పుదోవపట్టిస్తున్నారన్న విమర్శలు
- పేషీ ప్రక్షాళన చేయకపోతే మంత్రి భవిష్యత్తుకే నష్టమా?







Hence, I request you to kindly peruse the plea of the individual and necessary steps may be taken to do favor on the above as per norms.

With regards.

Yours Sincerely

(Y.S. AVINASH REDDY)
Y.S. AVINASH REDDY
MEMBER OF PARLIAMENT
LOKSABHA
KADAPA-A.P.

(మార్తి సుబ్రహ్మణ్యం)

**కార్మికశాఖపై మంత్రి పట్టు తప్పుతోందా? ఆయన మంచితనాన్ని కొందరు తమ స్వార్థానికి వాడుకుని, మంత్రిని బలిపశువు చేస్తున్నారా? ఓ ఇద్దరు పేషీలోనే దుకాణం పెడుతున్నారన్న ప్రచారంపై నిఘా విభాగం ఇప్పటికే నివేదిక పంపించిందా? తమకు గిట్టని అధికారులపై.. పేషీ నుంచే బినామీ పేర్లతో ఫిర్యాదులు వెళుతున్నాయన్న ఆరోపణలు నిజమేనా? ఫ్యాక్టరీస్ డిపార్టుమెంట్‌లోని 'తిమింగలాల తమ్ముడి'తో థర్డ్‌పార్టీ ఏజెన్సీ పనుల కేటాయింపు కోసం.. పేషీ మనుషులు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారన్న విమర్శల్లో నిజమెంత? ఓవైపు ఎన్నికల్లో మంత్రి గారు చేసిన అప్పులకు ఇప్పటికీ వడ్డీలు కట్టలేని పరిస్థితి. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వైనం. మరి ఇవన్నీ ఎవరికి చేరుతున్నాయి? ఎటు పోతున్నాయి? పేషీని ప్రక్షాళన చేయకపోతే మంత్రికి రాజకీయ మనుగడ ఉండదా? ఇదీ సచివాలయవర్గాల్లో హాట్ టాపిక్.**

జగన్ జమానా మారి కూటమి అధికారంలోకి వచ్చినప్పటికీ ఇంకా కొన్ని శాఖల్లో వైసీపీ వాసనలు కొనసాగుతున్నాయి. వైసీపీ హయాంలో అవినాష్‌రెడ్డి, పెద్దిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, విథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, బొత్స, ద్వారంపూడి అండ్ అదర్స్‌కు వీరవిధేయులుగా చెలామణి అయిన కొందరు ఉన్నతాధికారులు.. ఆ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ, ఇంకా దర్జాగా అదే స్థానాల్లో కొనసాగుతున్న వైనంపై..'మంచి ప్రభుత్వం' పెద్దమనసుతో కరుణించడం మీడియాలో రచ్చవుతోంది. అందులో పరిశ్రమలతో సంబంధం ఉన్న కార్మికశాఖ ఒకటి. పార్టీ-ప్రభుత్వానికి అప్రతిష్ట తీసుకువచ్చే చర్యలకు పాల్పడవద్దని.. సీఎం చంద్రబాబునాయుడు పదే పదే మిగతా.. 2లో



- జూన్ 20 కల్లా డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశం
- ఆర్థిక భారం తగ్గేలా సరికొత్తగా ఆలోచన చేయండి
- సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన

# ఆపరేషన్ మోడల్‌లో 'పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు'

**అమరావతి:** పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుకు ఆర్థిక భారం పడకుండా ఆపరేషన్ మోడల్‌లో నిర్వహించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. గోదావరి జలాలను పోలవరం నుంచి లిఫ్టుల ద్వారా తరలించేందుకు అయ్యే విద్యుత్ వినియోగాన్ని ప్రాజెక్టు ప్రాంతంలోనే పంప్డ్ స్టోరేజ్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడం ద్వారా ఉత్పత్తి చేసి భారం తగ్గించవచ్చని చెప్పారు. దీనిపై సోమవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ అనుసంధానానికి సంబంధించి డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఈ ఏడాది జూన్ 20 నాటికి మిగతా.. 2లో



## 2029 నాటికి ఏపీలో 20 లక్షల ఉద్యోగాలు!

10 లో



09

ఏపీలో ఉద్యోగులకు తీపి కబురు!



09

ఆయుష్ సేవల విస్తృతికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు



08

రుషికొండ బీచ్‌లో మళ్ళీ బ్లూఫ్లాగ్ రెపరెపలు!



10

తెలంగాణలో పెరగనున్న రిజిస్ట్రేషన్ ఛార్జీలు



07

పెరిగిన ఎంపీల జీతాలు

## సహాయక చర్యల్లో వేగం పెంచండి

- ఎస్ఎల్‌బీసీ ఆపరేషన్ ఇన్చార్జిగా ఐఏఎస్ శివశంకర్ నియామకం
- సీఎస్‌కు సీఎం రేవంత్ ఆదేశం
- సీఎంకు అధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఎస్ఎల్‌బీసీ సహాయ చర్యలపై సీఎం సమీక్ష

**హైదరాబాద్:** ఎస్ ఎల్ బీసీ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తెచ్చేందుకు అవసరమైన సహాయక చర్యలను కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సహాయక చర్యలను నిరంతరం దగ్గరుండి పర్యవేక్షించేందుకు ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటిని ప్రత్యేకాధికారిగా నియమించాలని సీఎస్ ను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీ కమిటీ హాల్ లో ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదానికి సంబంధించిన కొనసాగుతున్న సహాయక



చర్యల పురోగతిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్షించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల రోజులుగా ప్రమాద స్థలిలో కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిని విపత్తు మిగతా.. 10లో



# రైతుకు ఇదేనా భరోసా?

- అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి
- దారుణంగా పతనమైన పంటల ధర
- ఆ రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాలి
- వారికి ఇన్సూరెన్స్ సొమ్ము కూడా వచ్చేలా చూడాలి
- ప్రతి రైతుకు ఇదే నా భరోసా?
- మూడేళ్లు ఓపిక పట్టండి.. వచ్చేది మన ప్రభుత్వమే
- మన ప్రభుత్వం ఏర్పడగానే నెల రోజుల్లోనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ
- వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

**లింగాల:** వైయస్సార్ జిల్లా లింగాల మండలంలో భారీ ఈదురుగాలులు, అకాల వర్షాలతో నష్టపోయన పంటలను మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలించారు. తాతిరెడ్డిపల్లె, కోమన్నూతలలో పర్యటించిన వైయస్ జగన్ అక్కడ కూలిన అరటితోటలు పరిశీలించారు. ఆ రైతులతో మాట్లాడి, వారికి జరిగిన నష్టాన్ని ఆరా తీశారు.

రైతులను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే... మిగతా.. 10లో



# రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు

- సీఎం అయినంక కూడా అదే ఏడుపు
- మిషన్ భగీరథ నీళ్లకు కోత పెట్టింది
- గజ్వేల్ మీద కేసీఆర్‌ది కన్నతండ్రి ప్రేమ
- రేవంత్‌ది సవతి తల్లి ప్రేమ
- మాజీ మంత్రి హరీష్ రావు

**గజ్వేల్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు, దిగజారుడు, దివాళాకోరు రాజకీయాలకు పాల్పడుతున్నారు. కేసీఆర్‌కి - గజ్వేల్‌కు ఉన్నది తల్లీ పిల్లల పేగుబంధం. కేసీఆర్ గజ్వేల్‌ను తెలంగాణలో ఇతర పట్టణాలకు ఆదర్శంగా తీర్చిదిద్దారు. ఇవాళ వారి కృషితోనే గజ్వేల్‌ను సకల సౌకర్యాలతో అలరారే ఒక ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దారు. ఒకప్పుడు గజ్వేల్ అంటే కక్షలు, కుట్రలు, భౌతిక దాడులు, పోలీస్ కేసులు.

కేసీఆర్ వచ్చిన తర్వాత గజ్వేల్‌ను ప్రేమ, అభిమానాలకు, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా తీర్చిదిద్దారు. గజ్వేల్లో అనునిత్యం అభివృద్ధి, సేవా కార్యక్రమాలను కొనసాగించారు. దేశ ప్రధానమంత్రిని కూడా గజ్వేల్‌కు మిగతా.. 2లో

# 'లేబర్'లో లూటీరాజ్

లేబర్ డిపార్టుమెంట్‌లో లూటీరాజ్ నడుస్తోంది. పేషీలో చక్రం తిప్పేదంతా ఆ ఇద్దరే. వాళ్లు చెప్పిందే వేదం. ఎవరిని బదిలీ చేయాలన్నా, ఎవరికి పనులు కేటాయించాలన్నా ఆ ఇద్దరిదే పెత్తనం. తమ మాట వినని ఫ్యాక్టరీ అధికారులపై వాళ్లే మంత్రికి ఫిర్యాదులు ఇప్పిస్తారు. దానికో ప్రత్యేకమైన విభాగాన్నే ఏర్పాటు చేసుకున్నారు. వీరిలో ఒకటే కులానికి చెందిన ఆర్‌టిఐ యాక్టివిస్టులు, కుల సంఘాల నాయకులు, ఆర్గనైజేషన్లు ఉండటమే విశేషం. ఆ స్థానంలో తమ కులానికి చెందిన అధికారులను నియమించుకునేందుకు ఇదో తెలివైన ఎత్తుగడ.


ఇవన్నీ ఎవరైనా సీఎంఓకు ఫిర్యాదు చేస్తే.. అది కూడా సదరు వ్యక్తికి తెలిసిపోతుందట. కారణం సీఎంఓలో పనిచేసే ఓ యువ ఐఏఎస్ వద్ద పనిచేసే ఓ ఉద్యోగి... లేబర్ పేషీలో చక్రం తిప్పుతున్న ఈ అధికారికి బంధువు కావడమే దానికి కారణమట.

పోనీ ఆ ఫిర్యాదుదారులేమైనా ఫ్యాక్టరీ విభాగంలో బాధితులా అంటే అదీ లేదు. అసలు వారికి ఆ విభాగంతో సంబంధమే ఉండదు. కాకపోతే వారి ఫిర్యాదును అడ్డుపెట్టుకుని లూటీ చేసే నయాదందా ఇది! పేషీలో పని చేసే ఆయన తన శాఖలో తన కులం వారినే నింపేస్తున్నారు. ప్రభుత్వోద్యోగం చేస్తూ మత ప్రచారకుడిగా పనిచేస్తున్న ధిక్కారంపై చర్యలు తీసుకునేవారే లేరు.

లేటెస్టుగా తనకు సరిపడని కాకినాడకు చెందిన ఓ ఫ్యాక్టరీ అధికారులపై ఫిర్యాదు చేయించారు. ఎప్పుడో 2017లో అనంతపురం జిల్లాలో జరిగిన ప్రమాదానికి సంజాయిషీ ఇవ్వాలని వారిద్దరినీ విచారణకు పిలిపించడం బట్టి.. లేబర్ డిపార్టుమెంట్ పేషీలో దందారాజ్ ఎంత విశృంఖలంగా జరుగుతుందో సుస్పష్టం.

వైసీపీ హయాంలో బాధితులయిన కమ్మ, బీసీ అధికారులు, వ్యాపారులనూ విడిచిపెట్టని లేబర్ దందా ఇప్పటికే సీఎంఓకు చేరింది.

ఇక పొగాకు వ్యాపారానికి కేంద్రమైన గుంటూరులో పొగాకు బార్న్‌ల్లో పనిచేసే కార్మికులకు ఈఎస్ఐ



చెల్లించకుండా ఒక వెసులుబాటు ఉంది. దాన్ని అడ్డం పెట్టుకుని ఆ కంపెనీల నుంచి లక్షలు చేస్తున్న వసూల్ రాజా లీలలు..

**త్వరలో మీ మహానాడులో..**

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, మార్చి 2025 ||

# రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు

**మొదటి పేజీ తరువాయి..**

తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దే. ఎండకాలం వచ్చిందంటే అక్కా చెల్లెల్ల బాధలు వర్ణణాతీతం– గజ్వేల్లో తాగునీటి కోసం కటకటలాడేవారు.

ట్యాంకర్లతో పాటు, ఆటోల్లో, రిక్షాల్లో, డ్రమ్ములు పెట్టుకొని మంచినీళ్లు తెచ్చుకునే పరిస్థితి గ్రామాల్లో, గజ్వేల్ పట్టణంలో ఉండేది. కేసీఆర్ మిషన్ భగీరథను తెచ్చి మొట్టమొదలు చెల్లెళ్ల దాహార్తిని తీర్చారు. ఏ అక్కా చెల్లెల్లు నీళ్ల కోసం బిందెలు పట్టుకొని రోడ్లపైకి రాకుండా చేశారు. కేసీఆర్ ప్రతి ఇంట్లో మిషన్ భగీరథ నీళ్లతో ప్రతి ఇంట్లోని అక్కా చెల్లెళ్లను పలకరిస్తున్నారు.

కానీ, ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది – మిషన్ భగీరథ నీళ్లకు కోత పెట్టింది. మొదటి అంతస్తుకు నీళ్లొచ్చేవి, ఇవాళ నీళ్లు సరిగా రావడం లేదు. ఒకప్పుడు గజ్వేల్ రైతులు సాగునీరు లేక, కరెంటు లేక, ఉన్న భూములకు ధరల్లేక ఆత్మ విశ్వాసం కోల్పోయి, ఆత్మహత్యలకు పాల్పడే ప్రాంతంగా ఉండేది.

కేసీఆర్ కృషితో ఇటు మల్లన్నసాగర్, అటు కొండ పోచమ్మ సాగర్, గలగల పారే గోదావరి జలలాతో ధాన్యలక్ష్మి తాండవం చేస్తున్నది. ఇవాళ గజ్వేల్లో బంగారమోలె పంటలు పండుతున్నయి. ఎకరం 4–5 లక్షల్లేని భూముల ధరలు 1 కోటి నుంచి 4 కోట్ల వరకు పెరిగాయి. కానీ, ఇవాళ రేవంత్ రెడ్డి దరిద్రపు పాలన వల్ల గజ్వేల్లో ధనలక్ష్మి మాయమైపోతున్నది, భూముల ధరలు పడిపోతున్నయి

ఎవరికన్నా ఆపద ఉండి అమ్ముకుందామంటే, కొనే దిక్కు లేకుండా అయిపోయింది. కేసీఆర్ రాకముందు గజ్వేల్ లో పాఠశాలలు పాత బూత్ బంగ్లాల వలె ఉండేవి. గజ్వేల్ ను బ్రహ్మాండమైన ఎడ్యుకేషన్ హబ్ గా మార్చిండు కేసీఆర్. యూనివర్సిటీలతో, కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడేలా ఫారెస్ట్ యూనివర్సిటీ, హార్టికల్చర్ యూనివర్సిటీ, గురుకుల పాఠశాలలతో సరస్వతీ నిలయంగా తీర్చిదిద్దారు.

ఎక్కడ గోదావరి – ఎక్కడ పాండవుల చెరువు, ఆనాడు విడాకుల పంచాయతీలకు కేరాఫ్ అడ్రస్ ఉండేది ఈ చెరువు. ఇవాళ పసిపిల్లలు సాయంత్రం పూట కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నరు. గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ రోడ్డు అయితే నేనే వందసార్లు వచ్చిన. 3 కిలో మీటర్ల 36 గుంతలు ఉంటుండె – నాలుగు లేన్ల రహదారిని చేసిండు. రహదారుల పక్కన పచ్చని చెట్లలో, బైపాస్ రోడ్డులో కేసీఆర్ కనిపిస్తడు.

గజ్వేల్ లో జరిగిన అసాధారణ ప్రగతిలో కేసీఆర్ కనపడుతారు. గజ్వేల్ కు కలగానే మిగిలిన, రైలును తెచ్చిండు కేసీఆర్, ఎరువులు దింపే రాక్ పాయింట్ పెట్టించిండు. గజ్వేల్ కు – కేసీఆర్ కు మధ్య ఉండేది తల్లీబిడ్డల అనుబంధం. కానీ, రేవంత్ రెడ్డి ఇవాళ చిల్లర మాటలు, కుళు మాటలు మాట్లాడుతున్నరు. రేవంత్ రెడ్డి, నీ పాలనలో గజ్వేల్ కు 1 రూపాయి పని అయినా చేసినవా?

కేసీఆర్ మంజూరు చేస్తే, టెండర్లు అయి, నడుస్తున్న 181 కోట్ల రూపాయల పనులు రద్దు చేసినవు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ గజ్వేల్ ను కండ్లల్లో పెట్టుకున్నవు. గజ్వేల్ అభివృద్ధి మీద ఏడ్చినవు, కుళ్లినవు, ఇవాళ సీఎం అయినంక కూడా అదే ఏడుపు. కేసీఆర్ గర్జిస్తేనే మల్లన్నసాగర్ గేట్లు తెరిచినవు. నీ పరిపాలనలో తెలంగాణ జనం అల్లాడుతున్నరు.

కేసీఆర్ అంటే రైతుబంధు – రేవంత్ అంటే రైతుబంధును మింగిన రాబందు. నీ బూటకపు రుణమాఫీ సగం మందికిపైగా కానేలేదు. నీ 15 నెలల పాలనలో గజ్వేల్ కు ఇచ్చిందేమీ లేదు. కేసీఆర్ పై మాట్లాడే అర్హత, హక్కు నీకు లేవు. వేల కోట్ల అభివృద్ధి చేసి చూపిన్రు కేసీఆర్. చిల్లర రాజకీయాలు మాను రేవంత్ రెడ్డి. నీవు గజ్వేల్లో చిల్లర రాజకీయాలు మాట్లాడినా ప్రజలు కేసీఆర్ కే బ్రహ్మరథం పట్టిన్రు. గజ్వేల్ మీద కేసీఆర్ ది కన్నతండ్రి ప్రేమ – రేవంత్ ది సవతి తల్లి ప్రేమ.

నీది నిజమైన ప్రేమ అయితే రద్దు చేసిన 181 కోట్ల పనులను ప్రారంభించు, పునరుద్ధరించు, కొత్త పనులు మంజూరు చేయి. కేసీఆర్ ది గజ్వేల్ మీద కడుపు నింపే ప్రేమ, బతుకునిచ్చే ప్రేమ – రేవంత్ దేమో కపట ప్రేమ. వెజ్ నాన్ వెజ్, మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్ కడితే రైతులు బతుకుతున్నరు. గజ్వేల్ కు దశ దిశ ఇచ్చిండు కేసీఆర్. ఒక నాడు గజ్వేల్ అంటే గ్రామం, కరువు, తాగునీటికి కటకట.

ఇవాళ సకల వసతులతో కూడిన ఆదర్శ పట్టణం గజ్వేల్. మల్లన్నసాగర్ నిర్వాసితులు 90 శాతం మందికి 1260 కోట్లు కేసీఆర్ ఇచ్చారు. 10శాతం మిగిలిపోయిన వారికి కూడా 150 నుంచి 200 కోట్లు కూడా ఇవ్వు. మల్లన్నసాగర్ నిర్వాసితుల కోసం అసెంబ్లీలో నేను 26వ తేదీన కట్ మోషన్ ఇచ్చిన. మల్లన్న సాగర్ నిర్వాసితుల పక్షాన ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తాం.



# మంత్రి లోకేష్ కుటుంబంతో స్వర్ణ దేవాలయ సందర్శన

**అమృత్‌సర్:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, భార్య బ్రహ్మణి, కుమారుడు దైవాన్ష్ పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్ లోని సిక్కులకు పవిత్రమైన గోల్డెన్ టెంపుల్ శ్రీ హర్మందిర్ సాహిబ్‌ను సందర్శించారు. పవిత్రమైన ఈ గోల్డెన్ టెంపుల్ ని సందర్శించడం మంత్రి లోకేష్ అదృష్టంగా భావించారు. అందరికీ శాంతి, శ్రేయస్సు కోసం ప్రార్థించారు. స్వర్ణ దేవాలయం దైవిక ప్రశాంతత నిజంగా స్ఫూర్తిదాయకం అన్నారు. వాహెగురు ఆశీస్సులు మనందరికీ మార్గనిర్దేశం చేస్తాయన్నారు.

# కార్మిక శాఖలో 'రెడ్డి'కార్పెట్!

**మొదటి పేజీ తరువాయి..**

చేస్తున్న హెచ్చరికలు కొన్ని శాఖల చెవికెక్కడం లేదు. మంత్రులు–అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్న సీఎం ఆదేశాలు బేఖాతరవుతున్న వైచిత్రి.

మంత్రులు తమ బంధుమిత్రులను దూరంగా ఉంచాలన్న బాబు ఆదేశాలు, బుట్టదాఖలవుతున్న పరిస్థితి కొన్ని శాఖల్లో కొనసాగుతోందన్న చర్చ జరుగుతోంది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడునెలలవుతున్నప్పటికీ.. జగన్ జమానాలో చక్రం తిప్పిన అధికారులే ఇంకా కార్మికశాఖలో తిష్టవేసిన వైనమిది.

కూటమి అధికారంలోకి వచ్చినప్పటికీ ఇంకా పాతవాసనలు పోని శాఖల్లో.. కార్మిక శాఖ ఒకటన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జగన్ జమానాలో కడప ఎంపి అవినాష్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దన్నుతో కీలకమైన పోస్టింగులు తెచ్చుకున్న రెడ్డి సామాజికవర్గ అధికారులు.. ఇంకా అదే చోట దిగ్విజయంగా కొనసాగుతున్న వైనంపై, ఆ శాఖ అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

కార్మిక శాఖలో చక్రం తిప్పుతున్న'కొసరు బావగారు' వీరికి దన్నుగా ఉన్నట్లు కార్మిక శాఖలో ప్రచారం జరుగుతోంది. 'కొసరు' బావగారిని సంతృప్తి పరిస్తే చాలు.. కార్మిక, ఫ్యాక్టరీస్, బాయిలర్ విభాగాల్లో ఏ పనులైనా వాయువేగంతో జరిగిపోతున్నాయన్న ప్రచారం జరుగుతోంది.

'అసలు బావ'గారు పాపం ఎక్కడో హైదరాబాద్‌లో, తన మానాన తాను పద్ధతిగా వ్యాపారాలు చేసుకుంటుంటే.. 'కొసరు బావ'గారు మాత్రం, శాఖను దున్నేస్తున్నారన్న విమర్శలు, అమలాపురం టు రామచంద్రాపురం వయా అమరావతి వరకూ వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఫ్యాక్టరీస్, లేబర్ డిపార్టుమెంట్‌లో జరుగుతున్న తెరచాటు యవ్వారాలు ఇప్పటికే సీఎంఓకు పుంఖానుపుంఖాలుగా చేరాయట.

జగన్ జమానాలో కార్మిక శాఖలో కీలక హోదాలో పనిచేసిన పలువురు రెడ్డి సామాజికవర్గ ఉన్నతాధికారులు.. వైసీపీ ఓడిపోయి, కూటమి అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఇంకా నిక్షేపంలా అదే చోట కొనసాగుతున్న వైనం, కార్మిక శాఖలో చర్చనీయాంశమయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత, పోలీసుశాఖలో కానిస్టేబుల్ నుంచి అన్ని శాఖల్లోనూ బదిలీలు జరిగాయి.

జగన్ హయాంలో పనిచేసిన అధికారులు, సిబ్బందిని మరో చోటకు బదిలీ చేయడమో, అసలు పోస్టింగులు ఇవ్వకుండా వీఆర్‌లో పెట్టడమో జరిగింది. కానీ కార్మికశాఖలో మాత్రం అందుకు భిన్నంగా.. వైసీపీ జమానాలో పనిచేసిన రెడ్డి సామాజికవర్గ అధికారులే ఇంకా కొన సాగించడం విశేషం. ఇదంతా కార్మికశాఖలో చక్రం తిప్పుతున్న'కొసరు బావగారి' మహత్యమేనన్న ప్రచారం జరుగుతోంది.

విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించి జాయింట్ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా.. కర్నూలు జిల్లాకు చెందిన శివశంకర్‌రెడ్డి గత సర్కారు హయాంలో, కడప ఎంపి అవినాష్‌రెడ్డి సిఫార్సుతో ఆ పోస్టింగ్ దక్కించుకున్నారు. ఆ మేరకు అవినాష్‌రెడ్డి ఆయనకు సిఫార్సు లేఖ కూడా ఇచ్చారు. అనారోగ్య కారణాలు చూపించి ఆయన, తాను కోరుకున్న చోటకు బదిలీ చేయించుకున్నారు. ఎంపి అవినాష్‌రెడ్డి దన్ను ఉన్నందున, సహజంగా ఆయన హవా గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదని, ఆ శాఖ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చినప్పటికీ, ఇంకా ఆయనను అక్కడే కొనసాగించడం విశేషం.

ఇక గుంటూరు, ఎన్టీఆర్ కృష్ణా జిల్లాకు సంబంధించి డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా.. కర్నూలు జిల్లాకే చెందిన శివకుమార్‌రెడ్డి నాలుగేళ్ల క్రితం ఆ జిల్లాలో చేరారు. ఆయన వైసీపీ కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరించేవారంటూ, దానికి సంబంధించి ఆయన పాల్గొన్న ఫొటో ఒకటి అప్పట్లో సోషల్‌మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. విచిత్రంగా ఆయన కోసం శ్రీకాకుళంకు చెందిన ఒక బీసీ అధికారిని సస్పెండ్ చేశారట. ఆయన స్థానంలో రెడ్డిగారిని నియమించిన వైసీపీ సర్కారుపై, సస్పెండయిన బీసీ అధికారి హైకోర్టుకు వెళ్లి.. తన సస్పెన్షన్‌ను సవాల్ చేసి, పోస్టింగు తెచ్చుకోవలసి వచ్చిందని కార్మిక శాఖ వర్గాలు గుర్తు చేశాయి.

చిత్తూరు జిల్లా ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా.. వైసీపీ హయాంలో చేరిన శివశంకర్‌రెడ్డి అప్పటిమంత్రి పెద్దిరెడ్డి బంధువు రాజశేఖర్‌రెడ్డి దన్నుతో, అక్కడ పోస్టింగ్ తెచ్చుకున్నారన్న ప్రచారం జరిగింది. అప్పటినుంచి అన్ని ఫ్యాక్టరీలు.. 'కొసరు 'బావగారు' సేఫ్టీ థర్డ్ పార్టీ ఏజెన్సీకే వర్కు ఇవ్వాల్సిందేనట. ఈ ఏజెన్సీ హవా కడప నుంచి కృష్ణా జిల్లా వరకూ విస్తరించిందంటే.. జగన్ జమానాలో ఎంత హవా నడిచిందో ఊహించుకోవచ్చంటున్నారు.

ఇక కర్నూలు డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా జగన్ జమానాలో నియమితులైన నారాయణరెడ్డి, ఇప్పటికీ అదే శాఖలో కొనసాగుతుండటం విశేషం. బదిలీల సమయంలో మిగిలిన అధికారులంతా బదిలీ అవుతున్నప్పటికీ, వీరిని మాత్రం తరచూ మినహాయిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం మారినా వీరంతా ఇంకా అక్కడే కొనసాగుతున్నారంటే.. వీరికి పైస్థాయిలో ఎంత పలుకుబడి ఉందో స్పష్టమవుతోందని కార్మిక శాఖ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రధానంగా 'కొసరు బావగారి' అండదండలు ఏ స్థాయిలో ఉన్నారో అర్థమవుతోందంటున్నారు. ఫ్యాక్టరీస్ విభాగంలో మహా'రాజు'లా చక్రం తిప్పుతున్న ఓ అధికారి దన్ను, పుష్కలంగా ఉండటమే దానికి కారణమంటున్నారు. త్వరలో రిటైరవుతున్న సదరు అధికారి, ముందస్తుగా ఒక పెద్ద ఫార్మా కంపెనీలో సేఫ్టీ అధికారిగా ఉద్యోగం సంపాదించేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

అటు లేబర్ డిపార్టుమెంటులో కూడా జరుగుతున్న అడ్డగోలు బదిలీలకు అంతులేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సహజంగా ఏ అధికారిని వారి సొంత జిల్లాల్లో నియమించరు. కానీ ఘనత వహించిన కార్మికశాఖలో మాత్రం ఆ నిబంధనను కొండెక్కించేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ నియామకాలలో సొంత జిల్లా నిబంధనను, అతిక్రమించారని కార్మికశాఖ వర్గాలు చెబుతున్నాయి.

విజయనగరం జిల్లాకు చెందిన ఓ అధికారికి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలుబీ ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన అధికారిని అదే జిల్లాలోబీ కర్నూలు జిల్లాకు చెందిన ఓ అధికారికి అక్కడి మూడు జిల్లాల బాధ్యతలు అప్పగించారట.

అయితే దీనిని కొందరు ప్రశ్నించిన సందర్భంలో.. వారికి పోస్టింగులు ఇచ్చేందుకు ఎక్కడా ఖాళీలు లేవన్న సమాధానం, ఉన్నతాధికారుల నుంచి వచ్చిందట. నిజానికి వారి స్థాయి అధికారులను బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వెల్ఫేర్ బోర్డు (బీఓసీడబ్ల్యు)కు సీఈఓలుగా నియమించే అవకాశం ఉందని కార్మిక శాఖ అధికారి ఒకరు వివరించారు. అయితే అది లాభసాటి పోస్టు కాదనే ప్రచారం ఉందట.

ఇక బాయిలర్ విభాగంలో పనిచేస్తున్న ఒక ఉన్నతాధికారిపై, గత ఏడాదిలో ఏసీబీ దాడి జరిగింది. అయినప్పటికీ మళ్లీ అదే స్థానంలో నియమించారంటే.. 'కొసరు బావగారి' హవా, కార్మిక శాఖలో ఏ స్థాయిలో నడుస్తుందో అర్థమవుతోందని కార్మికశాఖ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

# ఆపరేషన్ మోడల్‌లో 'పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు'

**మొదటి పేజీ తరువాయి..**

పూర్తి చేయాలని, ఇదే ఏడాది అక్టోబర్ 20 కల్లా ప్రాజెక్టుకు సీడబ్ల్యుసీ ఆమోదం పొందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పర్యావరణ అనుమతులు కూడా పొంది, త్వరగా పనులు ప్రారంభించాలని చెప్పారు.



### మొత్తం ప్రాజెక్టు స్వరూపం :

పోలవరం–బనకచర్ల అనుసంధానానికి మొత్తం రూ.81,900 కోట్లు ఖర్చుకానుంది. ఈ అనుసంధానం ద్వారా రోజుకు 2 టీఎంసీలు డిశ్చార్జ్ అవుతుంది. 368.60 కి.మీ ఓపెన్ కెనాల్ ద్వారా నీరు తరలిస్తారు. మెయిన్ టన్నెల్ 20.50 కి.మీ ఉండగా, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ 6.60 కి.మీ., పైపులైను 17 కి.మీ. వరకు నిర్మిస్తారు.

ఇందుకోసం మొత్తం 9 లిఫ్ట్‌లు వినియోగిస్తారు. 3,377 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు 15,300 ఎకరాల అటవీ భూమితో కలిపి మొత్తం 54,000 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది. అలాగే బొల్లాపల్లి రిజర్వాయర్ కోసం 5 గ్రామాల్లో 18 నివాస ప్రాంతాల వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది. ఈ అనుసంధాన ప్రక్రియను ప్రభుత్వం మొత్తం 3 సెగ్మెంట్లుగా చేపట్టనుంది.

### సెగ్మెంట్ 1 :

పోలవరం నుచి ప్రకాశం బ్యారేజ్ దిగువన ఉన్న పవిత్ర సంగమం వరకు తాడిపూడి వరద కాలువ ద్వారా 175 కి.మీ వరకు 18,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. దీనికి 1,401 ఎకరాల భూమి అవసరం అవుతుంది. ఇందుకోసం రూ.13,800 కోట్లు ఖర్చు కానుంది.

### సెగ్మెంట్ 2 :

వైకుంఠపురం నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తీసుకువెళ్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 83.40 కి.మీ., 12.05 కి.మీ. పైపులైన్, 6 లిఫ్ట్‌లు నిర్మిస్తారు. 2,493 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తారు. 230 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ సెగ్మంట్‌లోని బొల్లాపల్లి రిజర్వాయర్‌కు 152 టీఎంసీల లైవ్ స్టోరేజ్ సామర్థ్యం ఉంటుంది. ఇందుకు రూ.35,750 కోట్ల వ్యయం అవుతుంది.

### సెగ్మెంట్ 3 :

బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 109.80 కి.మీ., పైపులైన్ 5.7 కి.మీ., మెయిన్ టన్నెల్, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ నిర్మిస్తారు. వ్యయం రూ.32,350 కోట్లు అవుతుంది.

### 12.4 లక్షల హెక్టార్లకు సాగునీరు :

పోలవరం–బనకచర్ల అనుసంధానం పూర్తయితే రాష్ట్రానికి ఎన్నో లాభాలు కలుగనున్నాయి. మొత్తం 12.4 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుంది. కాలువ ప్రవహించే సుమారు 400 కి.మీ. పొడవునా ఉన్న గ్రామాలకు తాగునీటి సమస్య తీరడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయి. అలాగే 430 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. బొల్లాపల్లి రిజర్వాయర్‌లో మత్స్య సంపద... ఇలా వివిధ మార్గాల్లో ఏడాదికి రూ.12,294 కోట్ల సంపద సృష్టి జరుగుతుందని అధికారులు అంచనా వేశారు.

# మంచినీటి ఎద్దడి ఉండకూడదు

**మొదటి పేజీ తరువాయి..**

అందించామని, ఈసారి కూడా ఎండలు తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో పశుగ్రాసం కొరతతో పాటు పశువులకు మంచినీరూ లభించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది గుర్తెరిగి అధికారులు తమ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.



### పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, తప్పనిసరిగా మంచినీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా కార్చిచ్చుకు కారణం అయినట్లు తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరిగే అస్కారం ఉండేపరిశ్రమల్లో మరితం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన రూ.39 కోట్లు విడుదలకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

నీటి లభ్యత పెంచేందుకు గ్రామాల్లో నరేగా ద్వారా ఫాం పాండ్స్ నిర్మాణం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వేసవిలో నరేగా కూలీలకు అదనపు పనిదినాలు మంజూరు చేయడంతో పాటు...వారికి పని ప్రాంతంలో నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉదయం ఆరు గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు.

అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే దోమల నివారణ చర్యలు చేపట్టాలని, తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలు వ్యాధుల బారినపడకుండా చూడాలన్నారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూసికి నిధులు ఇస్తారా లేదా?

- గాంధీ స్మృతి వనంకి నిధులు ఇస్తారా లేదా?
- కిషన్ రెడ్డి చెప్పాలి
- ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారు
- బిజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్



**హైదరాబాద్:** మూసి పునరాభివృద్ధికి మీరు నిధులు కేటాయిస్తారా లేదా? మీరు మేనిఫెస్టో లో పెట్టిన విధంగా నిధులు ఎందుకు కేటాయించడం లేదు? ముఖ్యమంత్రి ఈసా మూసి ఎక్కడైతే ప్రారంభమైందో అక్కడ బాపు ఘాట్ దగ్గర గాంధీ స్మృతి వనం కట్టి, దేశంలోనే బాపు ఘాట్ అభివృద్ధి చేసుకోవాలని సిఎం ఆలోచన.

అలా చేయడం వల్ల అక్కడ అభివృద్ధి చేసుకోవచ్చు. ఒక నగరంలో రెండు ప్రాంతాలను కలుపుతూ నదులు పోయే ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతుంది. అంతర్జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. ఏదో దుర్బుద్ధి ఉందని ప్రభుత్వం ను బదనం చేస్తున్నారు, మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది. దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు?

మూసి కి సంబంధించి నిధులు ఇస్తారా లేదా? హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలి. మీరు మేనిఫెస్టో లో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా? మూసి అభివృద్ధి తెలంగాణ లో అంతర్భాగం కాదా? అనేక రాష్ట్రాల్లో కాలువల అభివృద్ధికి నిధులు ఇస్తున్నారు. గాంధీ గారిని వ్యతిరేకించే మీరు గాంధీ గారి స్మృతి వనం కి నిధులు ఇస్తారా లేదా? తెలంగాణ ప్రజలకు చెప్పాలి

హైదరాబాద్ కి సంబంధించి అంశాల్లో మీరు మేనిఫెస్టో లో పెట్టారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోతున్నమ్. మూసి నిర్వాసితులను బలవంతంగా ఎక్కడ తొలగించడం లేదు వాటిని పునరావాసం కల్పిస్తూ అన్ని రకాల సహకారం ఇస్తున్నాం. హైదారాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తామని మేనిఫెస్టో లో చెప్పారు. మరి నిధులు ఎందుకు కేటాయించడం లేదు? ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారు.

# అసలేం జరుగుతోంది తెలంగాణాలో?

(సుదర్శన్)



దేవుడా!..ఏం జరుగుతోంది?
ఔరంగజేబ్ కూడా ఇట్లా భయపెట్టి వసూలు చేయలేదేమో..
ప్రజలకు అందాల్సిన సౌకర్యాల గురించి అయితే ఒక్కరూ స్పందించరు..
అప్పుడెప్పుడో ఇందిరమ్మ పాలనలో బ్యాంకోల్లు ఇండ్ల తలుపులు పీక్కపోయింద్రు..
ఇప్పుడేమో ఇండ్లే సీజ్ చేస్తామంటున్నారు.
ప్రజా పాలనలో
ప్రజలకు సహాయకారిగా ఉండకుండా, ప్రజల ఆస్తిపాస్తులను గుంజేసుకొని..వారి మానమర్యాదలను మంటకలుపుతారా?..
రూపాయి రూపాయి పోగేసుకొని గింతంత జాగ్రత్త కొనుక్కొని కాసింత నీడను ఏర్పాటు చేసుకుందామనుకుంటే... ఎల్ఆర్ఎస్ లేదా ఇంకోదాని పేరుతో ఆ కాగితం..ఈ కాగితం తెమ్మంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తారా?..
అసలు నిజంగా ప్రజలను గుండెల్లో పెట్టుకొనే నాయకులు, ప్రభుత్వాలు
ప్రజలకు డెడ్ లైన్ లు పెడతారా?
మళ్లీ బొగ్గు బాయి..బొంబాయి..దుబాయ్‌ల వలసల వైపేనా తెలంగాణ జీవనం..ప్చ్!
అసలేం జరుగుతోంది తెలంగాణాలో?

డిజిటల్ న్యూస్ పేపర్

మంగళవారం 25, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 3,52,725

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న,
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 25, మార్చి 2025



# మాకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదు...

◆ లావు శ్రీకృష్ణదేవరాయలు



**గుంటూరు, మహానాడు:** మీరు మొదలెట్టారు... నేను ముగింపు ఇస్తా.. ఈ వ్యవహారం అది ఎంత దూరం వెళ్తుందో చూసుకుందాం.. నేనేదో కాల్ డేటా తీసుకున్నానని ఆరోపించారు. మా ఇంట్లోనూ మహిళలు ఉన్నారు.. మా వాళ్లకు ఒక న్యాయం, బయటివారికి ఒక న్యాయం ఉండదని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కొంత మందిని హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతంలో మాకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదు. అమరావతిలో అనేక విద్యాసంస్థలు భూమి కోసం దరఖాస్తు చేసుకున్నాయి. మా వైపు నుంచి ఇప్పటివరకు ఎలాంటి దరఖాస్తు లేదు. ఇదంతా మీతో ఎవరు మాట్లాడించారో నాకు బాగా తెలుసు.. అని సజ్జలకు, రజనీకి ఎంపి డైరెక్ట్‌గా వార్నింగ్ ఇచ్చారు.





## ఎంఎంటీఎస్ బాధితురాలికి
# అండగా బీజేపీ

- ◆ యశోద ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన బీజేపీ ఎమ్మెల్యేలు
- ◆ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పాయల శంకర్, పాల్వాయి హరీష్, రామారావుపటేల్
- ◆ బాధితురాలికి భరోసా ఇవ్వడంతోపాటు నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**సికింద్రాబాద్:** ఎంఎంటీఎస్ రైలులో ప్రయాణిస్తున్న 22 ఏళ్ల యువతిపై దాడి చేసిన దుర్మార్గులను అరెస్ట్ చేయకపోవడం బాధాకరమని బీజేపీ ఎమ్మెల్యేలు పాయల శంకర్, పాల్వాయి హరీష్, రామారావు పటేల్ మండిపడ్డారు. బాధితురాలి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును సైతం వారు ఖండించారు.

సాయంత్రం బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డితో కలిసి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి విచ్చేసిన ఆయా ఎమ్మెల్యేలు బాధితురాలని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయడంతోపాటు ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఇంత దుర్మార్గం జరిగినా నిందితులను అరెస్ట్ చేయలేదని, ఈ విషయంలో ప్రభుత్వం నుండి సరైన స్పందన కూడా లేకపోవడం శోచనీయమన్నారు,

ఆడపిల్లపై అఘాయిత్యానికి ప్రయత్నించారని తెలిసిన వెంటనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని స్పందించిన తీరు అభినందనీయమన్నారు. బీజేపీ పక్షాన బాధితురాలికి అన్ని విధాలా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

బండి సంజయ్, శిల్పారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మెరుగైన చికిత్స కోసం బాధితురాలిని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బాధితురాలిపై దాడి చేసిన ఆగంతకులను పట్టుకుని శిక్షించకపోవడం, కనీసం బాధితురాలికి తగిన వైద్య, ఆర్థిక సాయం కూడా చేయకపోవడం క్షమించలేనిదని మండిపడ్డారు. ఇకనైనా వెంటనే ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించిన తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేశారు.

# అమరావతి కాంట్రాక్టుల్లో భారీ అవినీతి

- ◆ కిలోమీటర్ రోడ్డుకు రూ.53 కోట్ల రూపాయలా?
- ◆ 8 అనుకూల సంస్థలకే రూ.28,210 కోట్ల విలువైన పనులు
- ◆ మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల నుంచి 8 శాతం కమీషన్లు
- ◆ రివర్స్ టెండరింగ్ అమలు చేస్తే రూ.3000 కోట్లు ఆదా అయ్యేవి
- ◆ రాజధాని పేరుతో నిర్మాణ పనుల్లో భారీ అక్రమాలు
- ◆ అధిక రేట్లకు పనులను కట్టబెడుతున్న చంద్రబాబు
- ◆ ప్రతిగా వారి నుంచి కమీషన్లు దండుకుంటున్నారు
- ◆ కూటమి పాలనలో అవినీతి వ్యవస్థీకృతం
- ◆ నెల్లూరు వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**నెల్లూరు:** అమరావతి రాజధానిలో జరుగుతున్న పనుల్లో కూటమి సర్కార్ భారీ అవినీతికి తెర తీసిందని వైయస్ఆర్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు తనకు అనుకూలమైన ఎనిమిది సంస్థలకే 59 ప్యాకేజీల కింద మొత్తం రూ.28,210 కోట్ల విలువైన పనులను కట్టబెట్టారని అన్నారు.

వీటికి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల కింద ఇచ్చే రూ.2821 కోట్ల నుంచే 8 శాతం కమిషన్లుగా దండుకుంటున్నారని మండిపడ్డారు. తన అవినీతికి అడ్డం వస్తాయనే ఉద్దేశంతోనే గత ప్రభుత్వంలో వైయస్ జగన్ తీసుకువచ్చిన రివర్స్ టెండరింగ్, జ్యుడీషియల్ ప్రివ్యూ విధానాలను పూర్తిగా తొలగించారని అన్నారు.

రాజధాని అమరావతి పనుల్లో వేల కోట్ల రూపాయల దోపిడీకి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. తమకు అనుకూలమైన సంస్థలను ఎంపిక చేసుకుని, వాటికి అధిక రేట్లకు టెండర్లను కట్టబెట్టడం, వారికే మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల కింద పెద్ద ఎత్తున నిధులను విడుదల చేయడం, దాని నుంచి తిరిగి కమీషన్లను దండుకోవడంను ఒక వ్యవస్తీకృత విధానంలాగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఒకచేత్తో అడ్వాన్‌లను ఇవ్వడం, మరోచేత్తో వారి నుంచి కమీషన్లను అందుకోవడం కూటమి ప్రభుత్వ కొత్త పాలసీగా కనిపిస్తోంది.

ఇప్పుడు భూముల విలువ వందరెట్లు పెరిగాయి. చంద్రబాబు, ఆయన బినామీలు అపర కుబేరులుగా మారారు. అలాగే అమరావతి



నిర్మాణం అంటూ 2014-19 మధ్యన చంద్రబాబు షాపూర్జీ-పల్లోంజీ సంస్థకు వేల కోట్ల రూపాయల పనులు అప్పగించారు. ఈ సంస్థ నుంచి కమిషన్లు వసూలు చేసిన చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని సాక్ష్యాధారాలతో సహా ఆదాయపన్ను అధికారులు పట్టుకున్నారు. ఇప్పుడు అదే వ్యక్తి కూటమి ప్రభుత్వంలో రాజధాని పనుల్లో చక్రం తిప్పుతున్నాడు.

### ఆ ఎనిమిది సంస్థలకే ఎందుకు?

చంద్రబాబుకు సన్నిహితమైన ఎనిమిది సంస్థలకే మొత్తం పనులను కట్టబెట్టారు. మెగా కృష్ణారెడ్డి, ఈనాడు పత్రిక అధినేత చెరుకూరి కిరణ్ బంధువు రాయల్ రఘుకు చెందిన ఆర్‌విఆర్ ప్రాజెక్ట్, చంద్రబాబు సన్నిహితుడు బీఎస్ఆర్ ఇన్ఫ్రా వ్యవస్థాపకుడు బలుసు శ్రీనివాస్, ఏవీ రంగరాజుకు చెందిన ఎన్‌సీసీ, మంత్రి నారా లోకేష్‌కు సన్నిహితుడు కనకమేడ వరప్రసాద్‌కు చెందిన కెఎంయు, ఎల్అండ్‌టీ వంటి సంస్థలకే ఈ పనులు కట్టబెట్టారు. వాటిల్లో ఎన్‌సీసీ సంస్థకు రూ.6124 కోట్లు, బీఎస్ఆర్ కు రూ.6214 కోట్లు, ఆర్వీఆర్ సంస్థకు రూ.6031 కోట్లు, మెగా సంస్థకు రూ.7022 కోట్లు, ఎంవీఆర్ సంస్థకు రూ.796 కోట్లు, ఎల్అండ్‌టీ కి రూ.809 కోట్లు, కెఎంవి సంస్థకు రూ.429 కోట్లు, బిఎస్పిసీఎల్ సంస్థకు రూ.779 కోట్ల విలువైన పనులను అప్పగించారు.

### కిలోమీటర్ రోడ్డుకు రూ.53 కోట్ల రూపాయలా?

ఒక కిలోమీటర్ రోడ్డుకు రూ.53 కోట్లు రూపాయలు ఆమోదించిన రోజులు ఎప్పుడైనా చరిత్రలో ఉన్నాయా? తారుతో వేస్తున్నారా? బంగారంతో వేస్తున్నారా? అనే అనుమానం కలుగుతోంది. చంద్రబాబు పాలనతో ఏదైనా సాధ్యం అనేందుకు ఇది నిదర్శనం. తాజాగా రాజధాని ముంపు నివారణ, రహదారుల నిర్మాణానికి ఏడీసీఎల్ ద్వారా 37 ప్యాకేజీలకు రూ.10,696 కోట్లకు టెండర్లు పిలిచారు. రూ.16,463 కోట్ల వ్యయంతో 22 ప్యాకేజీల కింద 34 వేల ఎకరాల్లో ప్లాట్ల అభివృద్ధి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, జడ్జిల భవనాల కోసం సీఆర్‌డీఏ ద్వారా టెండర్ లను పిలిచారు. మొత్తం 59 ప్యాకేజీలకు గానూ రూ.27,160 కోట్లు విలువైన పనులకు టెండర్లు పిలిచారు.

వీటికి 3.94 నుంచి 4.34 శాతం అధికంగా దాదాపు 1,049 కోట్ల భారం మోపుతూ రూ. 28,210 కోట్లుకు ఆ కాంట్రాక్ట్‌లను ఖరారు చేయడం జరిగింది. రివర్స్ టెండరింగ్‌కు బదులు అధిక రేట్లకు ఈ టెండర్లను ఖరారు చేశారు. అదే రివర్స్ టెండరింగ్ అమలు చేసి ఉంటే గతంలో ఉన్న లెక్కల ప్రకారం సగటున 8 శాతం ఆదా అయ్యేది. అంటే దాదాపు రూ.3000 కోట్లు ఆదా అయ్యేవి. రాజధానిలో రైతుల నుంచి 34 వేల ఎకరాల్లో ప్లాట్ల అభివృద్ధికి 18 ప్యాకేజీల కింద సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. రూ. 14887 కోట్లకు పనులను కాంట్రాక్టర్‌లకు అప్పగించింది. జీఎస్టీఈ, సీనరేజీ, న్యాక్ లను అదనంగా చెల్లిస్తామని చెప్పింది. ఈ మూడింటిని కలుపుకుంటే దాదాపు రూ. 17000 కోట్లకు పనుల విలువ పెరుగుతుంది.



# మహిళాభివృద్ధితోనే సమాజ పురోభివృద్ధి

- ◆ మహిళల భద్రత, గౌరవం, సాధికారత లక్ష్యం
- ◆ రామచంద్రపురంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- ◆ మహిళలపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదు
- ◆ మహిళల రక్షణ కోసం శక్తి యాప్
- ◆ కార్మిక శాఖ మంత్రి సుభాష్

**రామచంద్రపురం:** సృష్టికి మూలం, అన్నిటిలో సగభాగం ఐన మహిళలు నింగి నుంచి నేలదాకా అన్ని రంగాల్లో పోటీ పడుతూ ముందుకు దూసుకుపోతున్నారని, మహిళల భద్రత, గౌరవం, సాధికారత లక్ష్యంగా, మహిళా అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ రామచంద్రపురం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలక్ష్మి అధ్యక్షతన వైభవంగా, కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నారీ లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పని చేస్తుందన్నారు.

గతంలో ఎన్నడూ లేనివిధంగా బడ్జెట్లో మహిళా శిశు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం రూ. 4,332 కోట్లు హెచ్చించిందన్నారు. మహిళలు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయాల్లో రక్షణ పొందాలని సూచించారు. మహిళలు ఉన్నతంగా చదువుకోవాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలన్నారు. భారత సంతతికి చెందిన హ్యోమగామి సునీతా విలియమ్స్, మదర్ థెరిసా,ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే, సరోజినీ నాయుడులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్త్రీ లేకుండా సృష్టి లేదని, మహిళలు విద్యతోనే మనుగడ సాధించగలరన్నారు.

కుటుంబ వ్యవస్థను సక్రమంగా నడపగలిగిన సత్తా, ఘనత మహిళకే సాధ్యమన్నారు. మహిళకు ఆస్తి హక్కు కల్పించడం ద్వారా పురుషులతో సమాన హోదా కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అంగన్వాడీలు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సుభాష్ ను, మరో అతిధి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీనాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, ఎంఈఓ నాగేశ్వరి, డాక్టర్ కవిత, అంగన్వాడి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గ, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వీరలక్ష్మి, సూపర్వైజర్లు, టీచర్లు ఆయాలు పాల్గొన్నారు. అనంతరం కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### మహిళలకు మెండుగా ఉపాధి అవకాశాలు

రామచంద్రపురం నియోజవర్గంలోని మహిళలకు ఆర్థిక పరిపుష్టి కలిగేలా త్వరలో 30 చిన్న,మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు రానున్నాయని మంత్రి సుభాష్ వెల్లడించారు. వీటి ఏర్పాటుతో మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఇప్పటికే కుట్టు మిషన్ శిక్షణ, ఎంబ్రాయిడరీ, బ్యూటీ పార్లర్, ఆర్గానిక్ ఫార్మింగ్, పచ్చళ్ళు తయారీ వంటి శిక్షణ ఇచ్చేందుకు కృషి జరుగుతుందన్నారు.

శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అర్హులైన మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుపేదలు లేని, నిరుద్యోగం లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని తన ఆశయమని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# క్రికెట్ బెట్టింగుల జోలికెళ్ళి జీవితాలు నాశనం చేసుకోకండి

- ◆ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు, పందెం రాయుళ్లపై ప్రత్యేక నిఘా
- ◆ బెట్టింగులకు పాల్పడినా, నిర్వహించినా కఠిన చర్యలు
- ◆ బెట్టింగ్ ముఠాల కార్యకలాపాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి
- ◆ క్రికెట్ బెట్టింగులు పాల్పడినా, సహకరించినా కఠిన శిక్షలు
- ◆ ఐపీఎల్ క్రికెట్ సీజన్ నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

**అమరావతి:** అమాయక ప్రజలను యువతను లక్ష్యంగా చేసుకొని క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని వారిని ప్రలోభ పెట్టి క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్న వారిని వదిలే ప్రసక్తే లేదని వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని డిజిపి హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు.

ఐపీఎల్ క్రికెట్ సీజన్ నేపథ్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ బెట్టింగులు, బుకీల కదలికలపై ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రికెట్ బెట్టింగులు నిర్వహించే వ్యక్తుల సమగ్ర సమాచారం పోలీస్ శాఖ వద్ద ఉందని అన్నారు. వినోదం కోసమే క్రికెట్ చూడాలని, బెట్టింగుల వైపు ప్రజలు మొగ్గుచూపుకూడదని పిలుపునిచ్చారు.

అప్పులు చేసి బెట్టింగులు పెట్టి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దు అన్నారు. బెట్టింగ్ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల పట్ల యువత మరియు విద్యార్థులు ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నారని వారిపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు.

యువత బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. క్రికెట్ బెట్టింగులు పాల్పడినా, సహకరించినా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ తరహా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని వ్యవస్థీకృత నేరస్తులుగా పరిగణించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

బెట్టింగులు జరుగుతున్నట్టు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెట్టింగ్ ముతాల చేతిలో మోసపోయిన వాళ్ళు ఫిర్యాదు చేస్తే నిందితులపై కేసు నమోదు చేసి చర్యలు చేపడతామన్నారు.

## ఉద్యోగులకు అండగా ఉందన్న అక్కసుతోనే
# కూటమిపై వైసీపీ దుష్ప్రచారం!

◆ దుమ్మెత్తిపోసిన పల్లా శ్రీనివాసరావు



**అమరావతి, మహానాడు:** ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీడీపీ ఆంధ్రపదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతల అవినీతి, అక్రమాలకు ప్రభుత్వ ఉద్యోగులు సహకరించలేదన్న ఉద్దేశ్యంతో న్యాయబద్ధంగా చెల్లించాల్సిన నిధులు కూడా ఇవ్వకుండా వేధింపులకు గురిచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీ పెట్టిన బకాయిల్లో ఈ ఏడాది జనవరిలో రూ.1000 కోట్లకు పైగా చెల్లించాం.

రూ.6,200 కోట్లు వివిధ బకా యిల కింద ఉద్యోగులకు చెల్లించి అండగా నిలబడుతున్నారన్న అక్క సుతో వైసీపీ నేతలు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారు. ఈ రూ.6,200 కోట్లలో గత ప్రభుత్వ హయాంలో సీపీయస్ కింద పెట్టిన 6 నెలల బకాయిలు రూ.2,800 కోట్లు, జీపీయఫ్ బకాయిలు రూ.2,500 కోట్లు, ఏపీజీయల్ఐ బకాయిలు రూ.900 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లిస్తుంది. స్వతంత్ర ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఉద్యోగులను వేధించింది, అవమానించింది ఒక్క వైసీపీ హయాంలోనే. అయిదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క ఏడాదైనా ఒకటో తారీఖున వేతనాలు వచ్చాయా? ఉద్యోగులకు రావలసిన సరెండర్ లీవ్స్, మెడికల్ లీవ్స్, జీపీయఫ్ వంటి వాటిని బకాయిపెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని శ్రీనివాసరావు దుమ్మెత్తిపోశారు.

# విశాఖలో భారీగా క్రికెట్ బెట్టింగ్‌లు!

- ◆ పెదవాల్తేరులో ఓ గ్యాంగ్ నుంచి దాదాపు 80 బ్యాంకు ఖాతాల్లోని రూ.45 లక్షలు సీజ్
- ◆ రూ.178 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్టు విచారణలో వెల్లడి

**విశాఖపట్నం, మహానాడు:** ఐపీఎల్ సీజన్ షురూ అయిన నేపథ్యంలో బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలు పెరుగుతున్నాయి. వీరి ఉచ్చులో చిక్కుకొని ఎంతో మంది పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి, ఆత్మహత్యలకు పాల్పడుతున్న బాధితులెందరో. బెట్టింగ్‌ల కోసం బ్యాంకుల్లో బంగారాన్ని సైతం కుదువ పెట్టేవారు కొందరైతే, లోన్ యాప్‌లు, ప్రైవేట్ ఫైనాన్షియర్ల వద్ద వడ్డీలకు కాసే వారు మరికొందరు. ఈజీ మనీ కోసం అత్యాశతో బెట్టింగ్ ముఠా వలలో ప్రధానంగా యువత, ఆటోడ్రైవర్లు, భవన కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులు, చిన్నచిన్న వ్యాపారులు చిక్కుకుం టున్నారు.



### రూ.178 కోట్ల లావాదేవీలు

బెట్టింగ్‌లో లక్కు ఎవరికో ఒకరికే అన్న సంగతి తెలిసే బెట్టింగులకు పాల్పడుతున్నారు. ఇందులో ఓడిపోవడంతో అప్పులు తీర్చలేక ఏకంగా ప్రాణాలు తీసుకుంటున్న ఉదంతాలు నిత్యకృత్యం అయ్యాయి. ఏపీలో ఎక్కువగా విశాఖలో ఈ బెట్టింగ్ ముఠాలకు సంబంధించి కేసులు నమోదు అవుతున్నాయి. ఈ తరుణంలో ఈ ఏడాది జనవరిలో బెట్టింగ్ గ్యాంగుల స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. పెదవాల్తేరులోని అపార్ట్‌మెంట్‌లో ఒక బుకీ పట్టుబడగా పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి దాదాపు 80 బ్యాంకు ఖాతాల్లోని రూ.45 లక్షలను సీజ్ చేశారు. నిందితులు బెట్టింగ్‌లను నిర్వహించి రూ.178 కోట్ల మేర లావాదేవీలు జరిపినట్టు విచారణలో తేలింది. ఈ ఘటనలో ప్రధాన నిందితులతో సహా ఒక్కొక్కరిని అరెస్టు చేసే పనిలో పోలీసులు ఉన్నారు. ప్రస్తుతానికి అరెస్టు అయిన నిందితుల సంఖ్య 13కి చేరింది.

### ప్రధాన నిందితులకు రాజకీయ నేపథ్యం!

అరెస్టుఅయిన వారిలో ప్రధాన నిందితులు ఎక్కువగా రాజకీయ నేపథ్యం ఉంటోంది. దీంతో వారు ప్రస్తుతం బెయిల్‌పై బయటే ఉండటం గమనార్హం. అంతేకాకుండా మొన్నటి వరకు వైఎస్సార్సీ పీలో ఉండి, ఇటీవల కూటమి నేతల చెంత చేరారు. వీరి వద్ద ఉన్న పాత కాంటాక్టులతో పక్కా ప్రణాళిక వేసుకుని ఐపీఎల్ బెట్టింగ్‌లకు దిగుతున్నట్టు సమాచారం. డిజిటల్ లావాదేవీలు కాకుండా నగదు డిపాజిట్లు చేయించుకుని ఒక ఫోన్ నంబరు ఇస్తారు. ఆ నంబర్‌కు ఫోన్ చేస్తే పాతవారైతేనే బెట్టింగ్ కలుపుతారు. బుకీలకు తెలియని లేదా కొత్తనెంబర్లు నుంచి ఫోన్లువస్తే ఆ నెంబర్లను స్విచాఫ్ చేస్తారు.

### ఫిర్యాదు చేయాల్సిందిగా సీపీ సూచన

నగర శివారులోని పలు కాలనీల్లో అపార్ట్‌మెంట్లు అద్దెకు తీసుకుని నిందితులు బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. బుకీల కదలికలు, బెట్టింగ్‌లపై పక్కా సమాచారం ఉన్నా కొందరు పోలీసు సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం లేదని సమాచారం. ఇటీవల పట్టుబడిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని రుజువు కావడంతో స్పెషల్‌బ్రాంచి కానిస్టేబుల్‌పై సస్పెండ్ వేటు వేశారు. ఇలా కొందరు దాడులకు వస్తే సమాచారం ఇస్తాం అని బెట్టింగ్ ముఠాలతో జత కట్టి నట్టు తెలుస్తోంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌ల వల్ల మోసపోయిన వారు ఫిర్యాదు చేస్తే నిందితులను అరెస్టు చేస్తామని సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు.

# తెనాలి అభివృద్ధికి అందరూ సహకరించాలి

◆ మంత్రి మనోహర్

**తెనాలి, మహానాడు:** తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కొనుగోలు చేసిన రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీ, మూడు కంపాక్టర్లను మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం ప్రారంభించారు. శివాజీ చౌక్ వద్ద జరిగిన కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్న మంత్రి నాదెండ్ల వాటిని ప్రారంభించి జేసీబీ ఎక్కి స్టార్ట్ చేశారు. పట్టణ పరిశుభ్రత కోసం 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన నూతన వాహనాలను సక్రమంగా వినియోగించాలని అధికారులకు మంత్రి మనోహర్ సూచించారు.



ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన పట్టణాలకు దీటుగా తెనాలిని ముందుకు తీసుకువెళ్తామని, తెనాలి ప్రాంతంలో రోడ్ల వెడల్పు పనులు చురుగ్గా సాగన్నునాయని, ఇప్పుడు చేస్తున్న పనులు మొత్తం పూర్తయితే తెనాలి రూపురేఖలు మారుతాయని. పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ మున్సిపాలిటీకి సహకారం అందించాలని కోరారు.

డిజిటల్ న్యూస్ పేపర్
మంగళవారం 25, మార్చి 2025
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

## విద్యార్థులకు శుభవార్త


## జగన్ మోసం చేసి వదిలి వెళ్లిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపు

మొదటి విడతలో రూ.788 కోట్లు

నేడు రెండవ విడతగా
**రూ.600 కోట్లు**

మరో విడతలో రూ.400 కోట్లు
విడుదలకు హామీ

**మొత్తం రూ.1788 కోట్లు**





ఇది మంచి ప్రభుత్వం

## ఇదీ మంచి ప్రభుత్వానికి మోసగాడి ప్రభుత్వానికి తేడా

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 25, మార్చి 2025 ‖

## అంబేద్కర్ విగ్రహాలకు అవమానాన్ని సహించబోం

- దూబచర్ల దోషులను పెట్టుకోండి
- అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు బాలకోటయ్య డిమాండ్



**అమరావతి:** రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాలకు ఎలాంటి అవమానం జరిగినా, సహించబోమని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య హెచ్చరించారు. తూర్పు గోదావరి జిల్లా దూబచర్లలో అంబేద్కర్ విగ్రహానికి దుండగులు చెప్పల దండ వేసి అవమానించి సంఘటన నేపథ్యంలో ఆదివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. 135 అడుగుల ఎత్తులో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తూ, చట్ట సభల్లో, భారత పార్లమెంటులో అంబేద్కర్ ను గౌరవిస్తున్నా , ఇలాంటి హేయమైన సంఘటనలు జరగటం పట్ల ప్రభుత్వాలే భాధ్యత వహించాలని తెలిపారు. అంబేద్కర్ కాళ్ళు కడిగి, నెత్తిన నీళ్ళు చల్లు కుంటున్న ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాల మెడలో చెప్పుల దండలు వేసి పైశాచిక ఆనందం వ్యక్తం చేస్తున్న ముష్కరులను పట్టుకోలేరా? అంబేద్కర్ కి సనాతన ధర్మం అంటగడుతూ కొందరు చేస్తున్న ప్రచారంపై చర్యలు తీసుకోలేరా? అని ప్రశ్నించారు.

జరుగుతున్న అమానవీయ సంఘటనలపై కొత్త చట్టాన్ని తీసుకొని వచ్చి అంబేద్కర్ విగ్రహాలకు, మహనీయుల ప్రతిమలకు భద్రత కల్పించాలని కోరారు. వెంటనే దూబచర్ల సంఘటనకు బాధ్యులైన వారిని అరెస్టు చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే, కూటమి ప్రభుత్వానికి తిప్పలు తప్పవని బాలకోటయ్య హెచ్చరించారు.

## నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం..

- అచ్చెన్నాయుడు



**అమరావతి, మహానాడు:** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటుంది. అరటి, మొక్కజొన్న, బొప్పాయి, వరి పంటలకు కొన్నిచోట్ల అకాల వర్షాలతో పంట నష్టం జరిగింది. గత అయిదేళ్లలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఒక్క ఏడాది కూడా ఆదుకోలేదు. నాటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు అకాల వర్షాలతో నష్టపోయి రోడ్డున పడ్డా పరిహారం అందించకుండా జగన్ రెడ్డి విలాసాల కోసం వేలకోట్లు వృథా చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిహారం అందించి రైతులకు అండగా నిలబడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అకాల వర్షాలతో జరిగిన పంట నష్టం వివరాలను సేకరిస్తున్నారన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

అరటి రైతులకు హెక్టారుకు రూ.35,000 మేర ఇన్ పుట్ సబ్సిడీ అందజేయడంతోపాటు మొక్కలు తిరిగి వేసుకునేందుకు అదనంగా హెక్టారుకు రూ.75 వేలు అందజేస్తాం. మొత్తం రూ.1,10,000 వరకు సాయం అందుతుంది. ఇన్సూరెన్స్ ఉంటే వారికి అదనంగా చెల్లింపులు ఉంటాయి. అనంతపురం, సత్యసాయి, కడప, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటికే అధికారులు పర్యటించి వివరాలు సేకరిస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా త్వరలో ఎన్యూమరేషన్ ప్రక్రియ మొదలవుతుంది. రైతులు ఎవరూ అధైర్యపడవద్దు, ఆందోళన చెందవద్దు. ప్రభుత్వం ప్రతి ఒక్క రైతుకూ అండగా నిలబడుతుంది.

### అరటి రైతులు ఇప్పడు గుర్తుకు వచ్చారా జగన్?

పులివెందులలో అరటి రైతులు ఉన్నారని జగన్ రెడ్డికి ఇప్పుడు గుర్తొచ్చారా? గిట్టుబాటు ధర లేక గత అయిదేళ్లలో అరటి రైతులు నష్టపోయినా జగన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు. అరటి రైతులకు గిట్టుబాటు ధర లభించక పండించిన పంటను పులివెందులలో పశువుల దాణా కోసం ఉపయోగించిన ఘటనలు నువ్వు మరిచిపోయినా రైతులు మరిచిపోలేదు.

జగన్ హయాంలో అరటి రైతులను ఆదుకోవడానికి ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదు. ప్రభుత్వ కార్యాలయాలకు రూ. మూడు వేల కోట్లతో వైసీపీ రంగులు వేయడంపై చూపించిన శ్రద్ధలో ఒక వంతు కూడా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో చూపలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హెక్టారుకు ఇన్ పుట్ సబ్సిడీని రూ.25 వేల నుంచి రూ.35 వేలకు అందించిన విషయం జగన్ రెడ్డికి కనిపించలేదా?

## భలబద్రపురంలో 38 క్యాన్సర్ కేసులు!

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్



**అమరావతి, మహానాడు:**

రాష్ట్రవ్యాప్తంగా భలబద్రపురంలో అత్యధిక క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నాయని అనపర్తి ఎమ్మెల్యే అసెంబ్లీలో పేర్కొన్నారు. దీంతో వెంటనే 31 మెడికల్ టీంను అక్కడికి పంపాం. నాన్ కమ్యూనికబుల్ 3.0 సర్వేలో భాగంగా నాన్ కమ్యూనకబుల్ డిసిజ్ క్యాన్సర్ స్క్రీనింగ్ మొదలు పెట్టామని, ఇప్పటి వరకూ కోటి 93 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించగా వీరిలో లక్షా నలభై అయిదు వేల 649 మంది వేర్వేరు క్యాన్సర్ లతో బాధపడుతున్న అనుమానిత కేసులు వచ్చాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే..

భలబద్రపురానికి సంబంధించి రెండు రోజులు పాటు 10,800 మంది జనాభాలో 3,500 ఇండ్లు ఉన్నాయి. వీరిలో 2803 ఇండ్లవద్దకు వెళ్లి 8830 మందికి పరీక్షలు చేయగా 38 కేసులు బయటపడ్డాయి. దీనిలో గతంలో క్యాన్సర్ ఉన్న కేసులు ఉన్నాయి.

ఇండియాలో 14లక్షల 13 వేలు కొత్త కేసులు వచ్చాయి. లక్ష జనాభాకు 367 మంది అంటే 10వేలు జనాభా ఉన్న భలబద్రపురంలో 32కేసులు ఉన్నాయి. అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి, ఎమ్మెల్యేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాం. ఆయన అసెంబ్లీలో మాట్లాడడం మూలంగా మీడియాలో, పేపర్లలో హైలెట్ అయ్యి అందరికి తెలసింది. అనపర్తి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుంటే లక్షా 19వేల మందికి స్క్రినింగ్ చేయగా 736 సస్పెక్టెడ్ కేసులు వచ్చాయి. క్యాన్సర్ ట్రీట్మెంట్ ను 2022-25 మధ్య ఎన్టీఆర్ వైద్యసేవ కింద లక్ష 13 వేల 363 మందికి చికిత్స్ చేశారు. భలబద్రపురంలో క్యాన్సర్ అనుమానిత కేసులు అసాధారణంగా పెరగలేదు. స్క్రీనింగ్ ట్రయిన్డ్ సిహెచ్ సెంటర్లలో ఉండే వారు చేస్తారు... ఆశా వర్కర్లు కాదు.

లక్యాన్సర్‌ను కన్ఫం చేయడానికి చేసే పరీక్ష బయాప్సీ మాత్రమే, మిగిలిన పరీక్షలు అన్ని రూల్ అవుట్ చేయడానికే, కేజీహెచ్, గుంటూరు, కర్నూలులో క్యాన్సర్ ట్రిట్మెంట్ సౌకర్యాలు ఉన్నాయని వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు తెలిపారు. తొలి స్టేజులలో డయాగ్నోజ్ చేస్తే లైఫ్ స్పాన్ ను పెంచుకోవచ్చు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు కూడా ఓటీంను భలబద్రపురం పంపారు. పర్యావరణ అంశాలు క్యాన్సర్‌కు కారణం అంటే లంగ్స్, స్కిన్‌లు ఎఫెక్టు కావాలి. ఆ తరహా క్యాన్సర్‌లు అక్కడ డయాగ్నోజ్ కాలేదు. ఇదే అంశంపై సీఎం కూడా రివ్యూ చేశారని తెలిపారు.

## ప్రజాదర్బార్‌కి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



**విశాఖ, మహానాడు:**

వీఎంఆర్డీఏ ప్రజాదర్బార్‌కి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటిన్ కమిషనర్ విశ్వనాథన్‌లు అధికారులను ఆదేశించారు. సోమవారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కి విశేష స్పందన లభించింది.

ఈ ప్రజాదర్బార్‌లోప్రణవ్ గోపాల్, విశ్వనాథన్‌లు వినతులు స్వీకరించారు. వారిద్దరూ మాట్లాడుతూ ప్రజా దర్బార్‌కు వచ్చిన ఫిర్యా దులు, వినతులు గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరగకుండా బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. బాధితుల సమస్యలు స్వయంగా విని ఆయా అంశాలపై సంబంధిత అధికారులకి పలు సూచనలు చేశారు. భూముల వివరాలను మరింత లోతుగా అధ్యయనం చేసి, బాధితులకు సరైన వివరణ ఇవ్వాలని సూచించారు. సమావేశంలో కార్యదర్శి మురళీకృష్ణ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సారూ.. మీ వెంటే ఉన్నాం!

- బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సభకు 1,02,003 రూపాయలు విరాళం ప్రకటించిన ముఖరా కె గ్రామస్తులు



**ముఖరా:** బీఆర్ఎస్ పార్టీ 25 వ ఆవిర్భావ సభ ఖర్చుల కొరకు ముఖరా కె గ్రామస్తులు విరాళం ప్రకటించారు, కేసీఆర్ పాలనలో ముఖరా కె గ్రామంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందింది అని, కేసీఆర్ నాయకత్వంలో ముఖరా కె గ్రామం దేశం లోనే ఆదర్శ గ్రామంగా నిలిచింది అని,నాటి నుండి నేటి వరకు కేసీఆర్ వెంటే ఉన్నామని, గత 10 ఏళ్ళు కేసీఆర్ మమ్మల్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపాడు అని, ఇప్పుడు మేము కేసీఆర్‌కి రుణపడి ఉంటామని అందుకే కేసీఆర్ ఓరుగల్లులో నిరహించే బహిరంగ సభకు విరాళం ప్రకటించారు.

గ్రామస్తులు అందరూ కలిసి 1,02,003 రూపాయలను పార్టీ ప్రెసిడెంట్ కేసీఆర్‌కు అందజేయాలనీ సర్పంచ్ గాడ్గే మీనాక్షికి 1,02,003 రూపాయలు అందజేశారు, సర్పంచ్ మీనాక్షి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో ముఖరా కె గ్రామం దేశంలోనే ఆదర్శ గ్రామంగా నిలిచింది అని, గ్రామాని అన్ని రంగాల్లో కేసీఆర్ అభివృద్ధి చేశారని, ప్రతి ఇంటికి సంక్షేమం అందింది అని నాటి జల దృశ్యం నుండి నేటి వరకు కేసీఆర్ సారూ వెంటే ఉన్నామని మళ్ళీ కేసీఆర్ సారూ అడుగుజాడలో నడుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, రైతులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవినీతి సొమ్మును కక్కిస్తాం... చట్టపరంగా శిక్షిస్తాం!

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట, మహానాడు:** పట్టణంలో మంచి నీటి చెరువులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. రూ.40 లక్షల వ్యయంతో మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన 100 హెచ్‌పి మోటర్ మంచినీటి మోటర్ పంప్ సెట్‌ను ప్రత్తిపాటి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ వేసవికాలం ప్రజలకు



నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పంప్‌సెట్‌ను ప్రారంభించామని, ఈ పంప్ సెట్‌ను ఒకరోజు ఆడిస్తే మంచినీటి ట్యాంకర్లు మొత్తం నిండి మూడు రోజులు పాటు ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని అన్నారు. సుమారు 2058 సంవత్సరాల వరకు ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా సుమారు రెండేళ్ళపాటు పనులు నిర్వహిస్తే ప్రజలకు నీటి కష్టాలు తప్పుతాయని, దానికి సంబంధించిన టెండర్లు పిలుస్తున్నామన్నారు.

అమృత స్కీమ్ సంబంధించిన నిర్వహకులు ఎక్కడపడితే అక్కడ గుంటలు వేసి ఎటువంటి పనులు చేయలేదని మెగా స్కీమ్ నిర్వాహకులు ప్రజలకు సౌకర్యార్థం అన్ని పనులు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడాని ప్రజలు గమనించాలన్నారు. మంచి అధికారులు ఉంటే పనులు జరుగుతాయనే దానికి ఇదే నిదర్శనం అన్నారు. పురపాలక శాఖ మంత్రి నారాయణ రూ. 4 కోట్ల నిధులు సిసి రోడ్లకు, డ్రైనేజీలకు కేటాయించారన్నారు. ప్రజల అభిప్రాయం మేరకు అన్ని పనులు జరుగుతాయన్నారు.

### ప్రజల హృదయాల్లో అవినీతి మంత్రి రజిని!

రాష్ట్రంలో అవినీతి మంత్రి అనే ముద్రను మాజీ మంత్రి విడదల రజిని కైవసం చేసుకున్నారన్నారని, వైసీపీ చెందిన వారే కోర్టుకు వెళ్లారని ప్రత్తిపాటి తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ శాసన సభ్యుడు సోమేపల్లి సాంబయ్య ఆరుసార్లు పోటీ చేశారు. నేనూ ఆరు సార్లు పోటీ చేశాను.

మా మీద కోర్టుకు ఎవరూ వెళ్లలేదని, ప్రజల హృదయాల్లో అవినీతి మంత్రి అనే సుస్థిరాన్ని ఆమె సంపాదించు కున్నారని, ఎన్నికల్లో గుంటూరుకి పంపిస్తే తిరిగి మళ్ళీ చిలకలూరిపేటకు వచ్చి బీసీ మహిళను అంటే సింపతి వర్కౌట్ అవ్వదన్నారు. మీడియా ముందు పూనకం వచ్చినట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు గురించి ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చెప్పిన విధంగా అవినీతి సొమ్మును కక్కిస్తాం... చట్టపరంగా శిక్షిస్తామని ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో వినియోగదారుల హక్కులకు భరోసా!

- విజయవాడలో కొత్త అదనపు వినియోగదారుల ఫోరం బెంచ్ ప్రారంభం
- విస్తృతంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తాం
- రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ, మహానాడు:**

కూటమి పాలనలో వినియోగదారుల హక్కులకు రక్షణ, భరోసా కల్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ ల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ సిటీ సివిల్ కోర్టు సెంటర్ లో వినియోగదారుల కమిషన్ రెండో అదనపు బెంచ్ ను సోమవారం బెజవాడ బార్ అసోసియేషన్ భవనం రెండో అంతస్తులో మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, ఫోరం చైర్మన్, బెజవాడ బార్ అసోషియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యతలేని సరుకులు, కాలం చెల్లిన వస్తువులు అమ్ముతూ వినియోగదారులను మోసం చేసేవారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విజయవాడలో వినియోగదారుల హక్కులకు వేదికగా ఈ అదనపు బెంచ్ పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వినియోగదారులకు తగిన సమాచారం అందించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినియోగదారుల ఫోరం కేసుల పరిష్కారం మరియు వినియోగదారులకు పరిహారం అందించడంలో చాలా ముందుందన్నారు.

రాష్ట్రంలో 1,33,736 కేసులు వినియోగదారుల ఫోరంలో నమోదు చేస్తే చాలా వరకు వాటిని పరష్కరించామని తెలిపారు.

వినియోగదారుల జిల్లా ఫోరం లో రూ. 50 లక్షల విలువ వరకు, రాష్ట్ర ఫోరంలో రూ.2 కోట్ల విలువ వరకు కేసులు నమోదు చేయవచ్చన్నారు. వినియోగదారుడే రాజు అని, ప్రజలు ఎవర్ని చూసి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలన్నారు. దేశంలో మొదటిసారి రాష్ట్రంలో డిజిటల్ క్యాంపెయిన్‌ను స్కూల్స్, కాలేజీల్లో ప్రచారం చేస్తామన్నారు. వినియోగదారుల హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. మచిలీపట్నం వెళ్లాలంటే వినియోగదారులకు గతంలో చాలా ఇబ్బందిగా ఉండేదన్నారు. ఇప్పుడు విజయవాడలో వినియోగదారుల హక్కుల కోసం అదనపు బెంచ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వినియోగదారుల హక్కులను కాపాడటంలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో విజయవాడ వినియోగదారుల అదనపు బెంచ్ ఫోరం ఛైర్మన్ సీహెచ్. కిషోర్, సభ్యులు కే.శశికళ, బెజవాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అరిగల శివ రామ ప్రసాద్, అధ్యక్షులు కె. చంద్రమౌళి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుల సీహెచ్. అజయ్ కుమార్, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సోము కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. అసెంబ్లీకి హాజరుకాని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ శాసనసభా సభ్యత్వాన్ని రద్దు చేయాలని వినతి



అమెరికా లోని మిచిగాన్ రాష్ట్రంలో ప్రవాస భారతీయులు ఎంతో ప్రతిష్టాత్మకంగా జూలై 3 నుండి 5 వరకు నిర్వహిస్తున్నా 24వ తానా మహా సభలలో పాల్గొనాల్సిందిగా అసెంబ్లీలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహని కలిసి ఆహ్వానించిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు.

## ఇక ఆటలే.. ఆటలు!

- శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి ఆర్థిక సాయం
- టీటీడీ పాలక మండలి రూ.కోటి మంజూరు
- కృతజ్ఞతలు తెలిపిన శాప్ చైర్మన్ రవినాయుడు



**తిరుమల, మహానాడు:** తిరుపతిలోని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి రూ.కోటి మంజూరు చేస్తూ టీటీడీ పాలకమండలి తీసుకున్న నిర్ణయం పట్ల ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడు, ఈవో జె.శ్యామలారావు, ఏఈవో, బోర్డు సభ్యులను సోమవారం కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ గతంలో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సుకు టీటీడీ నిధులు కేటాయించేదని, తద్వారా టీటీడీ అనుబంధ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, క్రీడాకారులు, స్థానికులు కాంప్లెక్సులోని క్రీడావసతులను వినియోగించుకునేవారన్నారు. శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడుని కలిసి స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశానన్నారు.

ఇదే విషయాన్ని సీఎం నారా చంద్రబాబునాయుడు దృష్టిలో పెట్టామని, సీఎం ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర క్రీడాభివృద్ధికి టీటీడీ పాలకమండలి సహకరించడం సంతోషకరమన్నారు. తిరుపతి క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించంతోపాటు క్రీడల్లో వారు మరింత రాణించేందుకు టీటీడీ కేటాయించిన నిధులు దోహదపడ తాయన్నారు. తిరుపతి క్రీడాకారులు కూడా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన టీటీడీ ఛైర్మన్‌కు శాప్ ఛైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జనం గుండె చప్పుడు
5
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 25, మార్చి 2025

# నూజివీడు మామిడి ఇమేజ్ పెంచుతాం!

- మామిడి రైతులకు సబ్సిటీ రుణాలు
- 30 కోట్లతో మార్కెట్ యార్డు అభివృద్ధి
- త్వరలో ఎయిర్ కార్గో ఏర్పాటు
- రైతుల అభివృద్ధి పట్టించుకోని వైసీపీ
- మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు, మహానాడు:** నూజివీడు మామిడికి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్టు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి వెల్లడిం చారు. నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నా రన్నారు. నూజివీడు మామిడి పరిశోధన కిసాన్ మేళా వర్కుషాప్ ను పట్టణంలోని నాగేంద్ర వరలక్ష్మి కల్యాణ మండపంలో సోమవారం జరి గింది. మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్టాల్స్ సందర్శించి, రైతులు, వ్యాపారస్తులు, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పథ కాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. మంత్రి లోకేష్‌బాబు పాదయాత్రలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఈ మేరకు మామిడి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో వివిధ మౌలిక సదుపాయాలను 30 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్నామని, వీటిని వినియో గించుకుని నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు, వ్యాపా రులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు.

మామిడి దిగుబడికి భూసారం పెంచేలా తీసుకోవలసిన చర్యలు, నాణ్యమైన మామిడి ఉత్పత్తి విధానాలపై రైతులకు అవగాహన కలిగించి, నూజివీడు మామిడికి పూర్వవైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు రైతులకు ఉపయోగపడేలా మరిన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉందన్నారు. మామిడి రైతుల ఆర్థికాభి వృద్ధికి, పంటకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తానని, నాణ్య మైన మామిడిని విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన “ఎయిర్ కార్గో” సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రైవేట్ ఎగుమతి సంస్థలకు ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని తద్వారా విదేశాలకు మామిడి ఎగుమతి అయ్యి మామిడి రైతులు లాభాల బాట పడతారని అన్నారు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిటి అందజేస్తుందని దాన్ని మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు, మామిడి కాయలకు కవర్లు 60 శాతం సబ్సిటీ అందిస్తుందని అందరూ వినియో గించుకుంటే అధిక రాబడి పొందవచ్చని మంత్రి అన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి ఎయిర్ కార్గో త్వరలో ఏర్పాటు చేస్తానని, వచ్చే ఏడాది కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల

# సంక్షేమమే కూటమి లక్ష్యం

- ఇతర ప్రాంతాల్లో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులకు నేరుగా వారి ఖాతాల్లోకి పింఛను
- అర్హత కలిగిన ఏ ఒక్కరి పింఛన్ తొలగించం
- కేంద్ర సహకారంతో రాష్ట్రంలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలు
- వయోవృద్ధుల, విభిన్న ప్రతిభావంతులకు సంక్షేమంతో పాటు మెరుగైన సౌకర్యాలు
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**అమరావతి, మహానాడు:** వయోవృద్ధుల, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయోవృద్ధుల, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం మంత్రి అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ 2 వ సమావేశం, స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజాబులిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు, సామాజిక భద్రత పింఛన్లు, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా డిజిటల్ కార్డుల పంపిణీ, విభిన్న ప్రతిభావంతులకు వైకల్యం ధ్రువపత్రాల జారీ, ప్రధాన మంత్రి దివ్యాస కేంద్రాల (పిఎమ్‌డికెలు) స్థాపన, ఉపకరణాల సరఫరాతోపాటు వివిధ అభివృద్ధి పథకాలు/కార్యక్రమాలలో 5% రిజర్వేషన్ల అమలు, వసతి గృహాలు, కళాశాలల్లో విద్య నభ్యసిస్తున్న విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు డీబీటీ మోడ్‌లో పెన్షన్ల పంపిణీ తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు సంక్షేమంతోపాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇంటికి దూరంగా ఉంటూ వివిధ ప్రాంతాల్లో వసతి గృహాలు, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థకులకు పింఛన్ నేరుగా వారిఖాతాల్లోనే జమచేస్తాం. నిజమైన లబ్ధిదారులకు పింఛన్ అందించడమే లక్ష్యంగా వెరిఫికేషన్ జరుగుతోంది. అర్హత కలిగిన ఏ ఒక్కరి పింఛన్ తొలగించం. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలన్నదే మా ప్రభుత్వం లక్ష్యం. దివ్యాంగులకు అయిదు శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో అయిదు ప్రధాన మంత్రి దివ్యాస కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, వీటిని విజయవాడ, విశాఖ, ఒంగోలు, తిరుపతి, కర్నూలులో ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఆదేశాలిచ్చాం. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంధ విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం మొదట్లోనే బ్రెయిలీ లిపి పుస్తకాలు అందిస్తామన్నారు.




ఆటిజం విద్యార్థులు తల్లితండ్రులకు సైకాలజిస్టుల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పిస్తామని మంత్రి తెలిపారు.

కేంద్ర సహకారంతో రాష్ట్రంలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలు నిర్మిస్తున్నామని, అన్ని జిల్లాల్లో వృద్ధాశ్రమాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వయో వృద్ధుల హక్కులపై వారికి అవగాహన కల్పించటంతో పాటు చట్టాల్ని పటిష్ఠంగా అమలు చేయాలన్నారు.

ఒంటరిగా నివాసం ఉంటున్న వయోవృద్ధుల వివరాలు పోలీసు శాఖ సేకరించి గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. వయోవృద్ధులం దరికీ డిజిటల్ గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్టు మంత్రి తెలిపారు. వయో వృద్ధులపై వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, వృద్ధుల ఆరోగ్య సంరక్షతోపాటు ఆస్తుల సంకరక్షణకు ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి డోలా శ్రీ బాల వీరాజంనేయస్వామి తెలిపారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 25, మార్చి 2025

## టేబుల్ టెన్నిస్ పథకాలు సాధించిన ఉద్యోగినులకు సిఎస్ అభినందనలు



**అమరావతి:** ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొన్నరాష్ట్ర సచివాలయ ఉద్యోగులు కాంస్య పథకాలు సాధించడం పట్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు కాంస్య పథకాలు సాధించిన మైనార్టీ సంక్షేమ శాఖలో సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న మద్దా బేబి సరోజిని,జిఏడిలో సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న సహదేవ సత్యవతిలు సోమవారం రాష్ట్ర సచివాలయంలో వారు సాధించిన కాంస్య పతకాలు, ప్రశంసా పత్రాలను సిఎస్‌కు చూపించారు.

ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ ఇద్దరు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించి వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## మా మేయర్ కనిపించడం లేదు

- జీహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మిపై బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ ఫిర్యాదు



**హైదరాబాద్:** జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కనిపించడం లేదని, కనీసం ఆమె కార్యాలయంలో కూడా అందుబాటులో ఉండటం లేదని మల్కాజ్‌గిరి బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని సమస్యలపై ఆమె శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు.

కనీసం కార్యాలయంలో కూడా ఆమె అందుబాటులో ఉండకపోవడంతో సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని అన్నారు. పలు ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, చెత్త సమస్య, రోడ్ల దుస్థితి వంటి అంశాలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అనేక సమస్యలు ఉన్నప్పటికీ, మేయర్ వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వివిధ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారం కోసం ఆమె స్వయంగా పర్యటించడం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యలపై మేయర్ దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

## షీ టీమ్స్ ఏమి చేస్తున్నాయి?

- కమాండ్ కంట్రోల్ సెంటర్ పోలీసులకు వదిలేయాలి
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ను రాజకీయ వేదిక చేశారు
- ఎంఎంటీఎస్ ట్రైన్ లో అత్యాచార యత్నం నుండి తప్పించుకోవడానికి ట్రైన్ లో నుండి దూకిన బాధితురాలిని గాంధీ ఆస్పత్రిలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి పరామర్శించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్:** ఎంఎంటీఎస్ ట్రైన్‌లో బాధితురాలపై అత్యాచారం యత్నం జరిగింది. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైంది. మహిళ కోచ్ లోకి నిందితుడు ప్రవేశించి అత్యాచారం యత్నం చేశాడు. ఆగంతుకుడు నుండి తప్పించుకునేందుకు బాధితురాలు ట్రైన్ నుండి కిందకు దూకింది.

అమ్మాయికి గాయాలు పాలై చికిత్స జరుగుతుంది. బస్సులో, ట్రైన్స్‌లో కూడా మహిళలు భద్రత కరువైంది. మహిళలుపై అత్యాచారం కేసులు, క్రైమ్





రేట్ 22 శాతం పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. మహిళల భద్రతపై రాష్ట్ర పోలీసులు చర్యలు తీసుకోవాలి. బాధితురాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

రాష్ట్రంలో షీ టీమ్స్ ఏమి చేస్తున్నాయి? కమాండ్ కంట్రోల్ సెంటర్ ను రాజకీయ వేదిక చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పోలీసులకు వదిలేయాలి. లక్ష కెమెరాలు కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షణ చేయవచ్చు. కానీ సెక్రటేరియట్‌లో జరగాల్సిన కార్యకలాపాలు కమాండ్ కంట్రోల్‌లో చేస్తున్నారు. కమాండ్ కంట్రోల్‌ను పోలీసులకుకి అప్పగించి, శాంతి భద్రతలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం.

## ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా డాక్టర్ సూర్యదేవర కేశవరావుబాబు

**అమరావతి:** వైద్య రంగంలో విశేష సేవలందించిన డాక్టర్ సూర్యదేవర కేశవరావు బాబు ప్రతిష్టాత్మకమైన పదవికి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఆయనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రవిశ్వ విద్యాలయం నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ కేశవరావుబాబు.. మధుమేహ చికిత్సా నిపుణులుగా విశిష్ట ఖ్యాతి గడించారు. మధుమేహం, రక్తపోటుకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలుగు భాషలో పలు రచనలు చేసి, వైద్య పరిశోధనల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఓడీఏ ప్రాజెక్టు వైద్యాధికారిగా, వీఎంసీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసరుగా, వీఎంసీ స్కూల్ హెల్త్ ప్రాజెక్ట్ హెల్త్ ఆఫీసరుగా సేవలందించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ అధ్యక్షుడిగా సమర్థవంతంగా సేవలందించిన డాక్టర్ కేశవరావుబాబు.. ప్రస్తుతం ఐఎంఏ స్టేట్ వర్కింగ్ కౌన్సిల్ మెంబరుగా వ్యవహరిస్తున్నారు.



హాస్పిటల్ బోర్డ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిర్వహించిన పలు కార్యక్రమాలకు పరిశీలకుడిగా వ్యవహరించారు. డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ సలహాదారుడిగా సేవలందించిన డాక్టర్ కేశవరావుబాబు.. వివిధ అంశాలపై టీవీ, రేడియో మాధ్యమాల్లో అనేక ప్రసంగాలు చేశారు. ప్రధానంగా మధుమేహానికి సంబంధించి అనేక సదస్సుల్లో ప్రసంగించి, అత్యాధునిక చికిత్సలను ప్రజలకు చేరువ చేసేందుకు అద్వితీయమైన కృషి చేశారు.

డాక్టర్ కేశవరావుబాబు సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని సంకల్పించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆయనను ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబరుగా నియమించింది. ఈ నియామకం పట్ల డాక్టర్ కేశవరావుబాబు సంతోషం వ్యక్తం చేశారు. తనకు లభించిన ఈ పదవిని బాధ్యతగా భావించి, అంకితభావంతో సేవలందిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన డాక్టర్ కేశవరావు బాబుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పలువురు వైద్య నిపుణులు శుభాకాంక్షలు తెలియజేశారు. విజయవాడ నగర ప్రజలకు.. మరీ ముఖ్యంగా వన్ టౌన్ ప్రజలకు విశేష సేవలందించిన డాక్టర్ కేశవరావు బాబు ఏపీ మెడికల్ కౌన్సిల్ పదవికి మరింత వన్నె తెస్తారని వారు పేర్కొన్నారు.

## డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయండి

- ప్రజలకు మరింత చేరువగా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకెళ్లండి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశం

**అమరావతి:** ఆర్టీజీఎస్‌లో చేపడుతున్న డేటా అనుసంధాన ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశించారు. ఆర్టీజీఎస్ కార్యకలాపాలైన సోమవారం ఆర్టీజీఎస్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. డేటా అనుసంధానంతో ఏర్పాటు చేస్తున్న డేటా లేక్ పనుల ప్రగతి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డేటా అనుసంధాన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంకా డేటా అందివ్వని శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడి వారి నుంచి కూడా సాధ్యమైనంత త్వరగా డేటా తెప్పించి డేటా లేక్ పనులు వేగవంతం చేయాలన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకను గుణంగా ప్రజలకు మెరుగైన సేవలందించేలా డేటా లేక్ ఏర్పాటు పనులు చేపట్టాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ అమలు ప్రగతిపైన కూడా సీఎస్ సమీక్షించారు. వాట్సాప్ ద్వారా 200కుపైగా సేవలందించడం శుభపరిణామన్నారు. ప్రజలకు మరింత చేరువగా వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకెళ్లాలని, ప్రజలు సులభంగా ప్రభుత్వం నుంచి అన్ని సేవలను వాట్సాప్ ద్వారా పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునేవారి సంఖ్య ఇంకా పెరగాలని, పౌరులందరూ ఈ సేవలు ఉపయోగించుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో పౌరులు తమ వాయిస్ మెసేజ్ ద్వారా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు పొందే సదుపాయాన్ని కూడా త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో అధికారులు, సిబ్బంది యంత్రాంగం పనితీరు మరింత




పెంపొందించేలా ఈ-ఫైళ్ల క్లియరెన్సును మదింపు వేయాలన్నారు. ఐటీ మరియు రియల్ టైం గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ ప్రగతి గురించి సీఎస్‌కు వివరించారు.

పౌరులు వాట్సాప్ ద్వారా కేవలం టెక్ట్స్ మెజేజ్ ద్వారానే కాకుండా తమ వాయిస్ మెసేజ్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు సౌలభ్యంతో సులభంగా అన్ని సేవలు పొందేలా వాట్సాప్ గవర్నెన్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని, ప్రస్తుతం ఇది పరీక్ష దశలో ఉందని, త్వరలోనే దీన్ని పౌరులందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. వాయిస్ ద్వారా పౌరులు ప్రభుత్వం నుంచి తాము ఎలాంటి సేవ కోరుతున్నారో అడిగితే ఏఐ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆ సేవ పొందే చోటుకు ఆటోమేటిక్‌గా తీసుకెళ్లే సదపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు.

డేటా అనుసంధాన ప్రక్రియ కూడా వేగవంతం చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రతి ప్రభుత్వ శాఖలో ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీఓ)ను నియమించడం జరిగిందన్నారు. దాదాపుగా అన్ని శాఖలు డేటా లేక్‌తో అనుసంధానం అవుతున్నాయని, కొన్ని శాఖల నుంచి ఇంకా డేటా రావాల్సి ఉందని వాటిపైన ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి ప్రజలకు, రైతులకు వాతావరణం గురించి క్షుణ్ణంగా వివరాలు ఎప్పటికప్పుడు అందించేలా ఆర్టీజీఎస్‌లో అవేర్ (ఆంధ్రప్రదేశ్ వెతర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ ఎర్లీ వార్నింగ్ రీసెర్చ్ సెంటర్) హబ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

త్వరలోనే ఇది కార్యరూపం దాల్చబోతుందని తెలిపారు. ఈ సమావేశంలో జీఏడీ పొలిటికల్ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాంషు శుక్లా, ఎక్సైజు శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ ప్రవీణ్ ఆదిత్య ఆర్టీజీఎస్ ఇన్ ఛార్జి సీఈఓ ఎం. మాధురీ తదితరులు పాల్గొన్నారు.

## యువత జీవితంలో ఉన్నతంగా ఎదగాలి

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**హైదరాబాద్:** విద్యార్థులు,యువత ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, పట్టుదల, దీక్షాదక్షలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉద్బోధించారు. ది తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (రూరల్-టీటీడీసీఏ)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మాజీ ఛైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎంపీ రవిచంద్ర ప్రారంభించారు.

తెలంగాణ జిల్లాలకు చెందిన గ్రామీణ-అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీ(ఏయూసీఏ)జట్లకు మధ్య జరిగే ఈ పోటీల ప్రారంభోత్సవానికి ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరువలో తొండుపల్లి వద్ద ఎంపీస్ క్రికెట్ మైదానంలో సోమవారం నుంచి ఈనెల 31వతేదీ వరకు జరిగే ఈ టోర్నమెంటులో అండర్ -17 జట్లు పాల్గొంటున్నాయి.ఎంపీ రవిచంద్ర టాస్ వేసి, బ్యాటింగ్ చేసి ఈ పోటీలను ప్రారంభించి క్రికెటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ఆటకు మన దేశంలో రోజురోజుకు మరింత ఆదరణ పెరుగుతున్నదన్నారు.

ఇటీవల దుబాయ్‌లో జరిగిన వరల్డ్ క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలను సుమారు 100 కోట్ల మందికిపైగా టీవీలకు అతుక్కుపోయి చూశారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని,ఇందులో కూడా మంచి భవిష్యత్తు ఉందన్నారు. తాను చదువుకునే రోజుల్లో క్రికెట్, వాలీబాల్ ఆడేవాడినని,ఆటల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని, ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని చెప్పారు.క్రికెట్ దిగ్గజాలైన కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలను ఆదర్శంగా తీసుకుని అకుంఠిత దీక్షతో గొప్ప క్రీడాకారులుగా ఎదిగాల్సిందిగా ఎంపీ వద్దిరాజు క్రికెటర్లను ఆశీర్వదించారు.



## బండి సంజయ్ చిల్లర మాటలు

- రేవంత్ రెడ్డి కళ్ళలో ఆనందం కోసమే కేసీఆర్‌పై సంజయ్ ఆరోపణలు
- ఆ తలమాసిన అధికారి పేరును దమ్ముంటే సంజయ్ బయట పెట్టాలి
- సంజయ్‌ను నరేంద్ర మోడీ తక్షణమే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి.
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్
- కేసీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు



**హైదరాబాద్:** కేంద్రమంత్రి సంజయ్ గత ఎన్నికల్లో తనను గెలిపించిన సీఎం రేవంత్‌రెడ్డి కళ్లలో మెరుపుల కోసమే, తమ పార్టీ అధినేత కేసీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసూజు శ్రవణ్ మండిపడ్డారు. ఎవడో తలమాసిన అధికారి పేరు అడ్డుపెట్టుకుని ఆరోపణలు చేస్తున్న సంజయ్‌కు దమ్ముంటే , ఆ అధికారి పేరు చెప్పాలని సవాల్ చేశారు. కేసీఆర్‌పై ఆరోపణలు చేసిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ, దాసోజు నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

దాసోజు ఇంకా ఏమన్నారంటే.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ అత్యంత నీచమైన ,సభ్య సమాజం హర్షించని ఆరోపణలు చేశారు. బండి సంజయ్ తాను కేంద్ర మంత్రినని మరచి కార్పొరేటర్ కన్నా హీనంగా మాట్లాడారు. రేవంత్ రెడ్డి కళ్ళలో ఆనందం కోసమే సంజయ్ కేసీఆర్ పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. బీదర్‌లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ నడిపారని, ఎవరో పోలీసు అధికారి తనకు చెప్పారని సంజయ్ అన్నారు .ఆ తలమాసిన అధికారి పేరును దమ్ముంటే సంజయ్ బయట పెట్టాలి. ఏడు సార్లు ఎమ్మెల్యే ,మూడు సార్లు ఎంపీ గా పదేళ్ల పాటు సీఎం గా పని చేసిన కేసీఆర్ పై.. భాధ్యతాయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉంటూ ఆరోపణలు చేయొచ్చా ?

నేరం గురించి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వకపోతే ఆరోపణ చేసిన వారి తప్పవుతుంది. కేవలం సంచలనాల కోసమే తప్పుడు ఆరోపణలు చేసిన బండి సంజయ్ పై, పోలీసులు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. బండి సంజయ్ లాంటి వ్యక్తి మంత్రిగా కొనసాగడం కేంద్ర ప్రభుత్వానికే అవమానకరం. బండి సంజయ్‌ను నరేంద్ర మోడీ తక్షణమే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి.కరీంనగర్ నుంచి ఎంపీ గా గెలిచేందుకు సహకరించిన రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకు బండి సంజయ్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. బండి సంజయ్ ని బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించడానికి ఫార్మా ,ఐటీ కంపెనీల నుంచి ఆయన చేసిన వసూళ్ల దందానే కారణం. బండి సంజయ్ తన ఆరోపణల పై ఎన్ ఐ ఏ ,ఈడీ ,సిబిఐ లకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు ? తెలంగాణ సమాజం చైతన్యవంతమైన సమాజం .బండి సంజయ్ పిచ్చి ఆరోపణల పై తగిన విధంగా బదులిస్తుంది.

## రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం

- 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం సాధించిందేమీ లేదు
- వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు బీఆర్ఎస్ వ్యతిరేకం
- మైనారిటీల పక్షాన కొట్లాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే
- లక్షా 50 వేల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి...షాదీ ముబారక్ కింద తులం బంగారం ఇవ్వలేదు
- బాన్సువాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత



**బాన్సువాడ:** రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని, రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా లేదా ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా అని నిలదీశారు. ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలని అన్నారు.

రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా బాన్సువాడలోని జామా మసీద్ లో ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , బాన్సువాడ వైస్ చైర్మన్ జుబైర్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించినవక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, మైనారిటీల వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడడానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తేల్చిచెప్పారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకు ఒకటి చొప్పున మత ఘర్షణలు చోటు చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి ఏ ఒక్కరోజు ఈ ఘటనలపై సమీక్షించడం లేదని, జైనూర్‌లో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారని, అక్కడ హిందూముస్లింల ఇండ్లను దహనం చేసినా ముఖ్యమంత్రికి వాటిపై సమీక్షించేంత తీరిక లేదని విమర్శించారు.

బాధితులకు కనీసం పరిహారం ఇవ్వలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఎండగట్టారు. “తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికి మంచి చేయాలనే సంకల్పంతో కేసీఆర్ పని చేశారు. ఆ సోయి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు. ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోఫాను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టడం దారుణం. మైనార్టీల కోసం పెట్టిన బడ్జెట్ లో 25 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. ముస్లిం యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు అని వ్యాఖ్యానించారు.

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈద్ ముబారక్ చెప్పేందుకు వస్తారని, మైనార్టీల బడ్జెట్ ఎందుకు ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని ఆయనను ప్రశ్నించండని పిలుపునిచ్చారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ప్రభుత్వానికి అడ్వైజర్ అయ్యారని,



ఆయన ఏం సలహాలు ఇస్తున్నారో ప్రశ్నించాలని అన్నారు. మైనార్టీ గురుకులాలు కేసీఆర్ హయాంలో ఎలా ఉన్నాయి.. ఎప్పుడు ఎలా ఉన్నాయో పోచారం శ్రీనివాస్ రెడ్డి ని ప్రశ్నించాలని అని చెప్పారు. బాన్సువాడకు సాగునీళ్లు రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, కానీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాత్రం ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

కాగా, ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కూడా విడుదల చేయడం లేదని, కొన్ని రోజుల్లోనే విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతుందని, ప్రభుత్వం వెంటనే ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలవుతున్నా ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఎండగట్టారు.

ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం రూ.1,800 కోట్లు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి పోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మొదట ఆ బకాయిలు క్లియర్ చేసి విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారని, పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి విద్యార్థులకు బకాయిలు ఇప్పించాలని సూచించారు.

కేసీఆర్ షాదీ ముబారక్ కింద రూ.లక్ష మాత్రమే ఇస్తున్నారు... కాంగ్రెస్ ను గెలిపిస్తే రూ.1.60 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, మరి 15 నెలల్లో ఏ ఒక్కరికైనా రూ.1.60 లక్షలతో పాటు తులం బంగారం ఇచ్చారా? అని అడిగారు 15 నెలల్లో లక్షా 50 వేల కోట్లు అప్పులు చేసినా తులం బంగారం ఇవ్వలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నవారు బాజిరెడ్డి గోవర్ధన్, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్ఎస్ నాయకులు మొచ్చి గణేష్, సాయిబాబా, ఎజాజ్, రజాక్, సంపత్ గౌడ్, అయోషా ఫాతిమా, చాకలి సాయిలు, శివ సూరి , ఎండి ఆపోర్జ తదితరులు పాల్గొన్నారు

07

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, మార్చి 2025 ||

## ఇంకా ఎన్నాళ్లు సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ?

- వేతనాలు పెంచాలని అడగడమే ఆశాలు చేసిన నేరమా?
- ఆశాల గౌరవాన్ని పెంచింది కేసీఆర్, అరెస్టులు చేసి అగౌరవ పరుస్తున్నది రేవంత్ ప్రభుత్వం
- రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్ల అరెస్టులను బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం
- అరెస్టు చేసిన వారిని తక్షణం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం
- మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్: అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని అడగడమే ఆశాలు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం. హక్కుల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశా సోదరీమణుల పట్ల ఎందుకింత నిర్బంధం, ఎందుకింత నిరంకుశత్వం?

ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? ఆశా సేవలను గుర్తించిన కేసీఆర్ గారు మూడు సార్లు వారి పారితోషికాలను పెంచారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు రూ.1500 మాత్రమే ఉన్న వేతనాన్ని, రూ.9750 చేశారు. వారి గౌరవాన్ని మరింత పెంచారు. విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు గానూ మొబైల్ ఫోన్లు ఉచితంగా అందించి, ఆ బిల్లులను సైతం ప్రభుత్వమే చెల్లించే ఏర్పాటు చేసారు. ఆశాల గౌరవాన్ని పెంచింది కేసీఆర్ అయితే, నేడు అరెస్టులు చేసి అగౌరవ పరుస్తున్నది రేవంత్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆశాల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నది. హామీల పేరు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు. కాంగ్రెస్ చేసిన నయ వంచన పై ఎక్కడిక్కడ నిలదీస్తున్నారు.

నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, తప్పించుకుంటున్నది. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది.

ఇంకా ఎన్నాళ్లూ హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం, ఆశావర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. ఇచ్చిన హామీ నెరవేర్చేదాకా ఆశావర్కర్ల పోరాటానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేస్తున్నాం.

## పౌరసరఫరాల సంస్కరణలు దేశానికే ఆదర్శం

- 15 నెలలో అద్భుత ప్రగతి
- అక్రమార్కులపై ఉక్కుపాదం
- రూ.409 కోట్ల విలువైన బియ్యం స్వాధీనం
- ఐఐఎం సదస్సులో పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్



హైదరాబాద్: ఏడాదిన్నర కాలంగా పౌరసరఫరాల శాఖలో చేపట్టిన సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అన్నారు. పౌరసరఫరాల విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలకు చేరువ చేశామని , ప్రజా పంపిణీ ద్వారా పేదలకు నాణ్యమైన సరుకులను సకాలంలో అందించడమే కాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరుపుతున్నామని వెల్లడించారు.

కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు జరుపుతున్నామని తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు సిఎంఆర్ ఎగవేసిన మిల్లర్లపై ఉక్కు పాదం మోపుతున్నామని, గత 15 నెలల్లో రూ. 409 కోట్ల విలువచేసే బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్‌లోని ఐఐఎంలో జరిగిన అంతర్జాతీయ నాయకత్వ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా చౌహాన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 15 నెలల కాలంలో తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖలో చేపట్టిన సంస్కరణలు, వాటి ఫలితాలను వివరించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతమేరకు వినియోగించుకొని అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, వంద శాతం రూట్ ఆప్టిమైజేషన్ మైలురాయిని సాధించి తెలంగాణ భారతదేశంలో మొదటి రాష్ట్రంగా నిలిచిందని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి రూ. 12 నుంచి 15 కోట్లు ఆదా అవుతుందన్నారు.

పేదప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి వీలుగా రేషన్ పంపిణీ కోసం ఆధునిక చౌక ధరల దుకాణాల (జన్ పోషణ్ కేంద్ర) అమలు మరియు ఈ-పాస్ టెక్నాలజీని ఉపయోగించడం జరుగుతుందన్నారు. వరి ధాన్యం సేకరణలో వాతావరణ అంచనా సాంకేతికతను దేశంలోనే తెలంగాణ తొలిసారిగా ప్రవేశపెట్టడం జరిగిందని, దీనివలన రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.

ప్రభుత్వ బియ్యాన్ని (సిఎంఆర్) మిల్లర్ల నుంచి గడువులోగా సేకరిస్తున్నామని, గతంలో బియ్యాన్ని ఎగవేసిన సిఎంఆర్ డిఫాల్టర్లు మరియు బియ్యం అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవడం వలన రూ. 409 కోట్ల విలువైన బియ్యం రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. పిడిఎస్ బియ్యం జప్తు కేసులు 9 రెట్లు పెరిగాయని అన్నారు. నాణ్యమైన తెలం గాణ బియ్యం ఎగుమతి కోసం ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా బియ్యం ఎగుమతుల్లో తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేయడం జరిగిందన్నారు.

ప్రతినెలా తెలంగాణ ప్రభుత్వం 17వేల రేషన్ షాపుల ద్వారా 89. 52 లక్షల కుటుంబాలకు 1లక్షా 81 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తుందని ఈ బియ్యం నాణ్యత సరిగా లేకపోవడం వల్ల పేదలు బియ్యం తీసుకోవడానికి ఇష్టపడేవారు కాదని ఏడాది కాలంగా బియ్యం నాణ్యతను పూర్తి స్థాయిలో మెరుగపరచడం జరిగిందని క్షేత్రస్థాయిలో సిబ్బంది రాజీ పడకుండా నాణ్యమైన బియ్యాన్ని మిల్లర్లనుంచి తీసుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే నెల నుంచి రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నామని ప్రకటించారు.

కఠినమైన నాణ్యత నియంత్రణ చర్యలు, సాంకేతిక పర్యవేక్షణ మరియు రైతు-ఆధారిత చర్యలతో సహా ఆయన అమలు చేసిన సాహసోపేతమైన విధాన పరమైన మార్పులు పౌర సరఫరాల రంగంలో దేశ వ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయి.

ఏప్రిల్ 2025 నుండి ప్రజా పంపిణీ వ్యవస్థలో బలవర్థకమైన సన్న బియ్యం (ఫోర్టిఫైడ్) ప్రవేశపెట్టడం వంటి రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అమలు చేయడం ద్వారా ఆహార నాణ్యతను పెంపొందించడము విషయములో మరియు రైతుల శ్రేయస్సు పట్ల ఆయన నిబద్ధతను మరింత నొక్కి చెబుతాయి.

## 70 కోట్ల నిధులను ఇఫ్తార్ కోసం ఖర్చు చేయడం అన్యాయం

- మైనారిటీ సంక్షేమ నిధుల దుర్వినియోగాన్ని తక్షణమే ఆపాలి
- బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్వీ సుభాష్



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ నిధులను దుర్వినియోగం చేస్తోందని పౌర సమాజం వ్యక్తం చేసిన ఆందోళనకు బిజెపి మద్దతు తెలిపింది. రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇఫ్తార్ విందుల నిర్వహణ కోసం ఈ నిధులను వినియోగించడం బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పౌర సమాజం అభిప్రాయాలను గౌరవించాలని, సంక్షేమ నిధులను లక్ష్యబద్ధంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్న వారిలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సామాజిక కార్యకర్త డాక్టర్ లుబ్నా సర్వత్, కాంగ్రెస్ పార్టీ సభ్యుడు సలీం అల్‌హిందీ, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జనరల్ సెక్రటరీ సయ్యద్ రఫీ వంటి వివిధ రంగాల ప్రముఖులు ఉన్నారు.

భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ సంక్షేమ నిధుల సరైన వినియోగా నికి అనుకూలమని, అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్న వేళ రూ.70 కోట్ల నిధులను ఇఫ్తార్ కోసం ఖర్చు చేయడం అన్యాయమని సుభాష్ పేర్కొన్నారు. తెలంగాణ ఆర్థికంగా బలంగా ఉంటే అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు చేపట్టొచ్చు. కానీ, ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక సంక్షోభాన్ని అంగీకరించిన సమయంలో ఈ విధమైన ఖర్చులు సమంజసం కావు" అని తెలిపారు.

అలాగే, గ్రేటర్ హైదరాబాద్ మైనారిటీ కాంగ్రెస్ చైర్మన్ హర్షద్ షేక్ చేసిన వ్యాఖ్యలను బిజెపి తప్పుబట్టింది. గత 10 ఏళ్లుగా ఇలాంటి ఖర్చు జరుగుతోందని సమర్థించడం సరికాదని సుభాష్ పేర్కొన్నారు. "ఇంతకాలంగా ఒక తప్పు జరిగిందని అర్థం, అది ఎప్పటికీ కొనసాగాలి అనే కాదని" ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ నిధులు పారదర్శకంగా, లక్ష్యబద్ధంగా వినియోగించాల్సిన అవసరాన్ని మరొక్కసారి నొక్కిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవహారాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించి, అసలైన సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్వీ సుభాష్ డిమాండ్ చేశారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

- "యూఎస్ - ఇండియానా" రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్: తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలను వివరించి... ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా యూఎస్ - ఇండియానాకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో "ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్"



డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.

ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు హబ్ గా మారుతున్న తెలంగాణ వైపు యావత్తు ప్రపంచం చూస్తుందన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు.

పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి... నాణ్యమైన మానవ వనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించామన్నారు. నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు కోర్సులను అందిస్తున్నామన్నారు. ఐటీ రంగంలోనే కాకుండా బయోటెక్, ఫార్మా తదితర రంగాల్లోనూ తెలంగాణ గ్లోబల్ మార్కెట్ లో అత్యుత్తమ స్థానంలో ఉందన్నారు. ఎలీలిల్లీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటించాలని మంత్రి శ్రీధర్ బాబును డియెగో మోరాలెస్ ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సీఈఓ ఫాబియో పెరెజ్ పెరేయ్రా, ఇండియానా- ఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.





## కమ్మవారు విద్య, వైద్యం, ఉపాధిపై విస్తృతంగా దృష్టి సారించాలి

- ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనంలో తీర్మానాలు



ఒంగోలు: వీకేబీ కన్వెన్షన్‌లో కమ్మ వారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ అధ్యక్షతన ఆదివారం ఆంధ్రప్రదేశ్ కమ్మ సంఘాలు, కమ్మ ప్రముఖుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, విశాఖ పట్నం, విజయనగరం, రాజమండ్రి, కాకినాడ, తణుకు, ఏలూరు, ద్వారకా తిరుమల, ఒంగోలు, తిరుపతి, కర్నూలు,




అనంతపురం, గుంతకల్లు, గుత్తి, నంద్యాల, కడప గుడివాడ, బాపట్ల, వినుకొండ, కోటప్పకొండ, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, తెనాలి, మండపేట, రామచంద్రాపురం, రాజానగరం, కాణిపాకం, కపిలేశ్వరపురం మొదలైన ప్రాంతాల నుంచి కమ్మ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణాలో హైదరాబాద్, ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం నుంచి కమ్మ ప్రతినిధులు, కమ్మ సమాజంలో పెద్దలు పాల్గొన్నారు.

కాకతీయ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యదర్శి గూడూరు సత్యనారాయణ, సభ్యుడు మాజీ హైకోర్టు జడ్జి జస్టిస్ చల్లా కోదండరాం, ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు, తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరాం, ప్రముఖ విద్యావేత్త, వైద్యుడు గన్ని భాస్కరరావు, టీటీడీ సభ్యుడు అక్కిన ముని కోటేశ్వరరావు, గుంటూరు కమ్మ సంఘం అధ్యక్షుడు గోరంట్ల పున్నయ్య చౌదరి, కార్యదర్శి కోటేశ్వరరావు, గుంటూరు కాకతీయ కన్వెన్షన్ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ చంద్ర, వ్యవస్థాపక అధ్యక్షుడు, వినుకొండ కమ్మ హాస్టల్ వ్యవస్థాపకుడు గడిపూడి వెంకట్రాయుడు, నిర్వాహకులు రాధాకృష్ణ, కాంటినెంటల్ కాఫీ ఛైర్మన్ చల్లా రాజేంద్రప్రసాద్, గ్రేటర్ విజయవాడ అధ్యక్షుడు నన్నపనేని నాగేశ్వరరావు, వ్యవపస్థాపక కార్యదర్శి కనకమేడల శ్రీనివాస చక్రవర్తి, ఉపాధ్యక్షుడు గుమ్మడి రామకృష్ణ, లింగమనేని శివరామప్రసాద్, గుంటూరు బాలికల హాస్టల్ నిర్వాహకులు సామినేని కోటేశ్వరరావు, తిరుపతి కమ్మ సంఘం అధ్యక్షుడు పులిపాటి పురందర నాయుడు, గోకవరం కమ్మ హాస్టల్ నిర్వాహకులు నల్లూరు చలపతి, కపిలేశ్వరపురం కమ్యూనిటీ కిచెన్ నిర్వాహకుడు నెక్కంటి , బాపట్ల కమ్మ సంఘం అధ్యక్షుడు ఆచంట రమేష్, మహిళా అధ్యక్షురాలు మానం విజేత, గుత్తి కమ్మ సంఘం అధ్యక్షుడు గోపినీడి సురేంద్ర, అనంతపురం కమ్మ సంఘం సభ్యులు ఉమ్మన్ని శ్రీనివాసులు, కర్నూలు కమ్మ సంఘానికి చెందిన ప్రతాపనేని మాధవ నాయుడు, శ్రీకాకుళం కమ్మ సంఘం కార్యదర్శి కృష్ణ ప్రసాద్, విశాఖపట్నం కాకతీయ ట్రస్ట్ కార్యదర్శి నెక్కంటి వెంకటేశం, మందలపు జగదీశ్ వంటి ఇతర ముఖ్యులు పాల్గొని ప్రసంగించారు.

ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా కమ్మ సంఘం ప్రతినిధులు, ప్రముఖులు కూడా ప్రసంగించారు.

మండవ రమ వ్యాఖ్యాతగా వ్యవహరిం చారు. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు అడుసుమిల్లి శ్రీనివాసరావు, అంకమ్మ చౌదరి, అప్పసాని రాజేష్ పాల్గొని కమ్మ కుల సంఘాలు రాబోయే రోజుల్లో రాజకీయాల్లో పోషించాల్సిన పాత్ర గురించి ప్రసంగించారు. ప్రకాశం జిల్లా కమ్మ సంఘం ప్రధాన కార్యదర్శి అలా హనుమంతరావు వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించిన కమ్మ ప్రముఖుల సూచనలు, సలహాలు ఆనుసరించి పలు తీర్మానాలు చేశారు.

- విద్య, వైద్యం, ఉపాధి కార్యక్రమాలపై విస్తృత దృష్టి సారించాలని నిర్ణయించారు. కమ్మవారిలో ఆర్థికగా వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థినీవిద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి ఉచితంగా అందచేయాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే పోటీ పరీక్షలకు ఉచిత వసతి కల్పించి కోచింగ్ ఇప్పించాలని తీర్మానించారు.





- ఆర్థికంగా వెనుకబడి వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు వైద్య సహాయం అందించటం, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించటం, మెరుగైన వైద్య సదుపాయాలు, వైద్య పరీక్షలు అందించాలని నిర్ణయించారు.
- నిరుద్యోగ యువతీయువకుల్లో వృత్తి నైపుణ్యం పెంచేందుకు నిపుణులతో శిక్షణ ఇప్పించాలని తీర్మానించారు. వారికి ఉద్యోగం కల్పించడంలో సహాయం చేయటం, అర్హులైన వారికి స్వయం ఉపాధి కల్పించటంపై నిర్ణయం తీసుకున్నారు.
- కమ్మవారి చరిత్ర, కమ్మ ప్రముఖుల చారిత్రక గ్రంథాలు సేకరించి భావితరాలకు తెలియచేసేలా లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయనున్నారు.
- కమ్మవారి అభ్యున్నతిని ప్రతిబింబించేలా రాష్ట్ర రాజధాని ప్రాంతంలో "కమ్మభవన్" నిర్మించాలని నిర్ణయించారు. అక్కడి నుంచే అన్ని కార్యక్రమాలు పర్యవేక్షించటం, కోచింగ్‌కు వసతి కల్పించటం, లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయటం, సమావేశ మందిరం నిర్మించటం మొదలైనవి ఏర్పాటు చేయాలని తీర్మానించారు.
- రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందించే వీలుగా వారికి స్పాన్సర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
- కాకతీయ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతం నిర్వహిస్తున్న బాల, బాలికల వసతి గృహాల సంఖ్య 12 నుంచి 100కు పెంచాలని నిర్ణయించారు.
- గ్రామీణ ప్రాంతాల్లో తమ సంతానానికి దూరంగా, ఒంటరిగా నివాసం ఉంటున్న వృద్ధులకు సామూహిక భోజన వసతి కల్పించే "కమ్యూనిటీ కిచెన్"లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
- దేశ, విదేశాల్లో ఉంటున్న కమ్మ ప్రముఖులను ఒక తాటిపైకి తెచ్చి కమ్మ సమాజానికి గౌరవం, బలం చేకూర్చేలా "కమ్మ మహా సభ" నిర్వహించాలని నిర్ణయించారు.

## పెరిగిన ఎంపీల జీతాలు


- 24 వేలు పెంపు
- భత్యాలు, సౌకర్యాల పెంపు
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

ఢిల్లీ: పార్లమెంటు సభ్యుల వేతనాలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎంపీల జీతాలు, అలవెన్సులు, పింఛన్లను సవరించింది. పెంచిన వేతనాలు, అలవెన్సులు 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల జీతం నెలకు రూ.1 లక్ష నుంచి రూ.1.24 లక్షలకు పెరిగింది. రోజువారీ భత్యం రూ.2,000 నుంచి రూ.2,500కు.. మాజీ ఎంపీల పింఛన్‌ను నెలకు రూ.25,000 నుండి రూ.31,000కు పెంచారు. ఐదేళ్ల సర్వీసు తర్వాత, ప్రతి సంవత్సరం అదనపు పింఛన్‌ను రూ.2,000 నుండి రూ.2,500కు పెంచినట్లు పేర్కొన్నారు.

2018 ఏప్రిల్‌లో సిట్టింగ్, మాజీ ఎంపీలకు చెల్లించే జీతం, అలవెన్సులను సవరించారు. ఆ సమయంలో ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ఎంపీల మూల వేతనాన్ని నెలకు రూ. 1,00,000గా నిర్ణయించారు. 2018 సవరణ ప్రకారం, వేతనాలకు అదనంగా, ఎంపీలు తమ కార్యాలయ నిర్వహణ, ఓటర్లతో సంబంధాలు కొనసాగించడానికి నియోజకవర్గ భత్యంగా రూ. 70,000 పొందుతున్నారు.

దీనితోపాటు, నెలకు కార్యాలయ భత్యంగా రూ. 60,000, పార్లమెంటరీ సమావేశాల సమయంలో రోజువారీ భత్యంగా రూ. 2,000 అందుకుంటున్నారు. ఈ అలవెన్సులు కూడా ఇప్పుడు పెరగనున్నాయి. ఎంపీలకు ఫోన్, ఇంటర్నెట్ వినియోగం కోసం వార్షిక భత్యం కూడా లభిస్తుంది. తమ కుటుంబ సభ్యులతో కలిసి సంవత్సరానికి 34 ఉచిత దేశీయ విమాన ప్రయాణాలు, వృత్తిపరమైన, వ్యక్తిగత ఉపయోగం కోసం ఎప్పుడైనా ఫస్ట్ క్లాస్ రైలు ప్రయాణం చేయవచ్చు.



రోడ్డు మార్గం గుండా వెళితే మైలేజ్ అలవెన్స్ కూడా క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎంపీలు సంవత్సరానికి 50,000 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు 4,000 కిలో లీటర్ల నీటిని కూడా పొందుతారు. ప్రభుత్వ గృహ వసతిని కూడా భరిస్తుంది. ఐదేళ్ల పదవీకాలంలో, ఎంపీలకు ఢిల్లీలో అద్దె లేని వసతి కల్పిస్తారు. అధికారిక వసతిని ఉపయోగించకూడదనుకునే వ్యక్తులు నెలవారీ గృహ అద్దె భత్యం పొందడానికి అర్హులు. సీనియారిటీ ఆధారంగా హాస్టల్ గదులు, అపార్ట్‌మెంట్లు లేదా బంగ్లాలు పొందవచ్చు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
08
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 25, మార్చి 2025 ‖

# రుషికొండ బీచ్‌లో మళ్ళీ బ్లూఫ్లాగ్ రెపరెపలు!



- జెండా ఎగురవేసిన మంత్రి కందుల దుర్గేష్
- రుషికొండ బీచ్‌కు మళ్లీ బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్
- బీచ్ సౌందర్యం, స్వచ్ఛతను కాపాడేలా కార్యక్రమాలు ఉండాలి
- బీచ్ పర్యాటకానికి మరింత ఊతమిచ్చే విధంగా చర్యలు
- బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్‌ను నిలబెట్టుకోవాలంటే ప్రజా భాగస్వామ్యం అవసరం
- నిర్వహణ సామర్థ్యం పెంపొందించుకునేందుకు సమైక్యంగా పనిచేయాలి
- బీచ్ పరిశుభ్రతకు పర్యాటకులు పూర్తిస్థాయిలో సహకరించాలి
- అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు
- పర్యాటకాభివృద్ధి, ఆదాయం పెంపొందించేందుకు కృషి
- భూములు అన్యాక్రాంతం అయితే చర్యలు కఠినం
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**విశాఖపట్నం, మహానాడు:** విశాఖపట్నంలోని ప్రఖ్యాత రుషికొండ బీచ్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బ్లూఫ్లాగ్ జెండా ఆవిష్కరించారు. సోమవారం ఉదయాన్నే విశాఖపట్నం చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు అధికారులు, నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రుషికొండ బీచ్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి దుర్గేష్ ప్రసంగిస్తూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ తాత్కాలికంగా రద్దు అయిందని, తమ దృష్టికి రాగానే వెంటనే దాన్నిపునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు అన్నీ తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పర్యాటకుల ఆకర్షణకు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ తోడ్పడుతుందని ఈ నేపథ్యంలో బీచ్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని సూచించారు.

ఈ బీచ్‌లో బ్లూ ఫ్లాగ్ నిరంతరంగా ఉండేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణల నేతృత్వంలో ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేసుకున్నామన్నారు. బీచ్ లను పరిశుభ్రంగా ఉంచాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. బ్లూఫ్లాగ్ బీచ్ పదికాలాల పాటు నిలబడాలన్నా, పర్యాటకులను విశేషంగా ఆకర్షించాలన్నా ప్రజలు, స్థానికుల భాగస్వామ్యం చాలా అవసరమన్న అభిప్రాయాన్ని మంత్రి దుర్గేష్ వ్యక్తం చేశారు. నిర్వహణ సామర్థ్యం పెంపొందించుకునేందుకు నాయకులు, అధికారులు, ప్రజలు సమైక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇటీవల బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ ను డెన్మార్క్ కు సంబంధించిన సంస్థ తాత్కాలికంగా మాత్రమే ఉపసంహరించిందనే విషయాన్ని గుర్తుచేశారు. పూర్తిగా రద్దుచేస్తామని సంబంధిత నిర్వాహకులు ఎక్కడా చెప్పలేదన్నారు. తాత్కాలిక ఉపసంహరణ ద్వారా నిర్వహణ సామర్థ్యం పెంచుకునే బాధ్యతను గుర్తుచేసిందన్నారు. ఈ క్రమంలో విశాఖ రుషికొండ బీచ్ కి బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణ అయిందని తెలిపారు.

రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టులు తీసుకురావడం సులభమే కానీ వాటి సమర్థ నిర్వహణకు సమైక్యంగా పనిచేయాల్సిన అవసరముందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు. బీచ్ ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా చెత్తవేయకూడదని, సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలు సహా ఏది పడితే అది విసిరివేయకూడదని, నీటిని కలుషితం చేయకూడదని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పర్యాటకులకు, ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఈ ప్రదేశంలో నిర్ణయించిన నిర్దేశిత విధానాలను ప్రజలు పాటించేలా ప్రోత్సహించాలన్నారు. బీచ్‌కు అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు ఈ బ్లూ ఫ్లాగ్ తోడ్పడుతుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. దీనివల్ల బీచ్‌లోని పరిశుభ్రత, ఇతర సదుపాయాలు అన్ని సక్రమంగా నిర్వర్తించాల్సిన బాధ్యత పర్యాటక శాఖపై ఉందని చెప్పారు.

### పర్యాటక శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించింది

రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని తెలుపుతూ కొత్త పర్యాటక పాలసీని తీసుకొచ్చామని, పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించామని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకించి విశాఖపట్నంలోని పర్యాటక శాఖ అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేసి పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలన్నారు. విశాఖను అందంగా నిర్మించేందుకు అందరం మరింత కష్టపడదామన్నారు. ఈ క్రమంలో బాంబూ పాసింగ్ పేస్ లాంటివి ఏర్పాటు చేద్దామన్నారు. బీర్, వైన్ తదితర బీచ్ శాక్స్ ను ప్రవేశపెట్టి అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తామన్నారు. తద్వారా పర్యాటకాభివృద్ధితో పాటు ఆర్థికంగా కూడా బలోపేతం అయ్యేందుకు అవకాశముంటుందన్నారు. ఈ అంశాన్ని సీఎం దృష్టిలో ఉంచామన్నారు. త్వరలోనే నిర్ణయం వెలువడుతుందని భావిస్తున్నామన్నారు.

### స్థానికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం

రాష్ట్రంలోని 974 కి.మీల సుదీర్ఘ సముద్ర తీరంలో ఉన్న ఎన్నో బీచ్ ల్లో విశాఖలోని రుషికొండ బీచ్ కు ఒక ప్రత్యేకత ఉందని తెలిపారు. సహజ సిద్ధ అందాలు, చుట్టూ ఉన్న ప్రకృతి సంపద, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ జ్ఞానాన్ని అందించేలా బ్లూఫ్లాగ్ బీచ్ తయారు కావాలన్నారు. రుషికొండ సాధారణ బీచ్ కాదని కష్టపడి బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ తెచ్చుకున్నామని వివరించారు. బీచ్‌లో సౌందర్యానికి, స్వచ్ఛతకు పెద్దపీట వేయాలన్నారు. బీచ్‌లో అంతర్జాతీయ ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తద్వారా స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

స్థానికంగా ఉపాధి పొందుతున్న మత్స్యకారుల జీవితాలు ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత తమదన్నారు. నిబంధనల ప్రకారం ఎన్ని కార్యక్రమాలు చేసినా ప్రజాప్రతినిధులుగా మానవీయ కోణం ఆవిష్కరించే బాధ్యత తమకు ఉంటుందన్నారు. ఇక్కడ భూములు అన్యాక్రాంతం అయితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. స్థానిక ప్రజల అవసరాలు గుర్తిస్తామన్నారు. తదనుగుణంగానే తమ పద్ధతులుంటాయన్నారు. అంతిమంగా రుషికొండలో బ్లూఫాగ్ బీచ్ రెపరెపలాడేలా చేశామన్నారు. కూటమి ప్రభుత్వం కూడా రెపరెపలాడే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. బ్లూఫ్లాగ్ అజరామంగా నిలిచేందుకు తాము కృషి చేస్తామన్నారు. ఉగాది నుండి ప్రజల భాగస్వామ్యంతో పరిపాలన ఎలా జరపాలి అన్న అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమం ప్రారంభించబోతున్నారని తెలిపారు. తద్వారా పరిపాలనో ప్రజల భాగస్వామ్య ఆవశ్యకతను వివరించనున్నారని వెల్లడించారు.

ఈ సందర్భంగా పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహిస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట పర్యాటకశాఖ అభివృద్ధికి చేస్తున్న కృషిని మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మంత్రి దుర్గేష్ పలువురికి లైఫ్ జాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీటీడీసీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, విశాఖ కలెక్టర్ హరీంధర ప్రసాద్, పర్యాటక శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 25, మార్చి 2025 ‖

## సీఎం చంద్రబాబు చొరవ...

### జాతీయస్థాయికి అరకు కాఫీ ఘుమ ఘుమలు!

**న్యూఢిల్లీ:** సీఎం చంద్రబాబు అరకు కాఫీని జాతీయస్థాయిలో ప్రమోట్ చేసేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. కేంద్రంతో మాట్లాడి ప్రధానిని, లోక్ సభ స్పీకర్‌ని ఒప్పించి పార్లమెంట్ ఆవరణలో ప్రతినిధులకు అరకు కాఫీ రుచి చూసే సౌకర్యం కల్పించారు. లోక్‌సభ క్యాంటీన్‌లో అరకు కాఫీ స్టాల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, రాజ్యసభ క్యాంటీన్‌లో వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు.

ఈ ప్రారంభ కార్యక్రమానికి గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జుయల్ ఓరం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, టీడీపీ, బీజేపీ ఎంపీలు హాజరయ్యారు.







## నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట, మహానాడు:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రావులపాలెం బస్ డిపో కు నూతనంగా సమకూర్చిన రెండు అల్ట్రా డీలక్స్ బస్సులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్సులను సాలూరు, భద్రాచలం రూటుకు కేటాయించారని తెలిపారు. అలాగే త్వరలో రెండు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సులు కూడా అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, మైగపుల గురవయ్య నాయుడు, నందం సత్యనారాయణ, ధరణాల రామకృష్ణ, కోట వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో ఉద్యోగులకు తీపి కబురు!

**అమరావతి, మహానాడు:** ఏపీలో కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త అందించింది. ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమ చేస్తోంది. ఎంపాయిస్ జీఎల్ఐ, జీపీఎఫ్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం ఉదయం 11.30 గంటల నుంచి ఉద్యోగుల ఖాతాల్లో బకాయిలు పడుతున్నాయి. మొత్తం రూ. 6 వేల 200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధులు విడుదల అవుతున్నాయి.

## చిన్నారులకు ఉచితంగా మ్యాచ్ చూసే అవకాశం!

- ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ చిన్నికి నిర్వాహకుల ధన్యవాదాలు



**విశాఖపట్నం, మహానాడు:** ఇక్కడి క్రికెట్ స్టేడియంలో 30 మంది అనాథ చిన్నారులకు ఐపీఎల్ మ్యాచ్ చూసే అవకాశాన్ని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కల్పించింది. ఏసీఏ సొంత నిధులతో 30 టికెట్స్ కొనుగోలు చేసి, వైజాగ్ లోని పాపా హోమ్ అనాథ శరణాలయానికి అందజేసింది. దీంతో ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో సోమవారం రాత్రి ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు పాపా హోమ్స్ చిన్నారులు వెళ్ళారు. ఈ సందర్భంగా పాపా హోమ్స్ నిర్వాహకులు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కి కృతజ్ఞతలు తెలిపారు.

## నేలకొరిగిన అరటి తోట మంత్రి సవిత పరిశీలన



**గొడ్డుమర్రి, మహానాడు:** యల్లనూరు మండలం, గొడ్డుమర్రి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు క్రిష్ణంనాయుడు పొలంలో అకాల వర్షానికి అరటి పంట నేలకొరిగింది. ఈ తోటను సోమవారం రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌలి శాఖ మంత్రి ఎస్.సవిత పరిశీలించారు. కార్యక్రమంలో పాల్గొన్న జేసీ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, పులివెందుల ఆర్డీవో చెన్నయ్య, ఏపీఎంఐపీ పీడీ రఘునాథ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ దంపతులు

**అమరావతి, మహానాడు:** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



దేవుడు మంచి ఆరోగ్యం, సంతోషం, దీర్ఘాయుష్షు హోంమంత్రికి ఇవ్వాలని కోరుతూ గవర్నర్ దంపతులు ఫోన్ చేసి విష్ చేశారు. సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆమెను ఆశీర్వదించారు. అందుకు బదులుగా హోంమంత్రి అనిత వారిరువురు దంపతులకు కృతజతలు తెలిపారు.

## ఆయుష్ సేవల విస్తృతికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు

- భారీ స్థాయిలో ఉన్న ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి
- ఆయుష్ డిస్పెన్సరీల్లో 50 శాతం డాక్టర్ల కొరత
- దేశవిదేశాల్లో ఈ సేవల పట్ల ఆసక్తి పెరుగుతున్నా గత ప్రభుత్వం నిర్లక్ష్యంపై మంత్రి ఆందోళన
- ఆఖరి మూడేళ్లలో గత ప్రభుత్వం జాతీయ ఆయుష్ మిషన్ కింద చేసిన ఖర్చు శూన్యం
- కూటమి ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో చేసిన ఖర్చు రూ.41 కోట్లు
- పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా ప్రణాళికలు చేపట్టాలి
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




**అమరావతి, మహానాడు:**

దేశవిదేశాల్లో ఆయుస్ సేవల(ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ, హోమియోపతి) పట్ల ఆదరణ పెరుగుతున్నా గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ సేవలు కుదేలవడం పట్ల వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆందోళన వెలుబుచ్చి, పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈ సేవల విస్తృతికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో సోమవారం రాష్ట్రంలో ఆయుష్ సేవల పరిస్థితిపై సంబంధిత ఉన్నతాధికారులతో రెండు గంటల పాటు విస్తృతంగా చర్చించి పలు ఆదేశాలిచ్చారు.

ఆయుష్ డిస్పెన్సరీలు, ఆసుపత్రులు, కాలేజీల్లో నెలకొన్న భారీ సిబ్బంది కొరతపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి ఖాళీల భర్తీకి నిర్దిష్ట కాలంలో ప్రణాళికల్ని చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 1188 ఆయుష్ డిస్పెన్సరీల్లో డాక్టర్ల కొరత 50 శాతం మేర ఉన్నట్టు నేటి సమీక్షా సమావేశంలో వెల్లడయ్యింది. ఈ ఖాళీల సత్వర భర్తీకి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా నియామకాలు చేపట్టాలని సూచించారు. 601 డిస్పెన్సరీలు ఆయుష్ విభాగం ఆధీనంలో నడుస్తుండగా మరో 587 జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా నిర్వహించబడుతున్నాయి వీటితో పాటు 8 ఆసుపత్రులతో కలిపి ప్రతి నెలా 1,63,405 మంది వివిధ ఆయుష్ ఓపీ సేవల్ని పొందుతున్నారు. నెలవారీగా దాదాపు 1500 మంది ఇన్‌పేషెంట్ సేవల్ని పొందుతున్నారు. కోవిడ్ అనంతరం ప్రజల్లో ఆయుష్ సేవల పట్ల ఆసక్తి బాగా పెరిగినందున ఈ సేవల్ని ప్రస్తుతస్థాయి నుంచి భారీగా పెంచాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.

### గత ప్రభుత్వ నిర్లక్ష్యం

2021 నుండి అధికారం నుండి దిగిపోయేదాకా గత ప్రభుత్వం మూడేళ్ల పాటు జాతీయ ఆయుష్ మిషన్ కింద ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, అట్టి నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో ఆయుష్ సేవలు దెబ్బతిన్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మిషన్ కింద ఖర్చులో గత రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద 40 శాతం నిధుల్ని ఇవ్వకపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన అన్నారు. దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఆయుష్ మిషన్ కింద రూ.41 కోట్లకు పైగా ఖర్చు చేసిందని మంత్రి వివరించారు. పలు ఆయుష్ డిస్పెన్సరీలు నిర్వహించబడుతున్న భవనాల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ వీటి పునర్నిర్మాణం, మరమ్మతుల కోసం దాతల సాయాన్ని కోరాలని అధికారులకు సూచించారు. ఆయుష్ డిస్పెన్సరీల్లో వైద్యులు, సహాయక సిబ్బంది నిర్ణీత సమయం మేరకు విధులకు హాజరయ్యేలా చూడాలని, హాజరు విషయంలో నెలవారీ నివేదికలు అందజేయాలని మంత్రి ఆదేశించారు.

ఆంగ్ల వైద్యానికి లొంగని కొన్ని వ్యాధులకు సంబంధించి భారతీయ వైద్య విధానంలో పరిష్కారాలున్నందున అట్టి వ్యాధుల బారిన పడిన వారిని గుర్తించి, ఆయుష్ సేవల్ని అందించి వాటి ఫలితాల్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసే కార్యక్రమాన్ని ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు.

### క్రియాన్ పూర్తికి రెండేళ్ల గడువు

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో వెలుగు చూడని ప్రతిష్ఠాత్మకమైన క్రియాన్ (సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ యోగా, ఆయుర్వేద అండ్ నేచురోపతి) నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేసేలా తగు చర్యల్ని చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో గత కూటమి ప్రభుత్వం రూ.100 కోట్లు ఖర్చయ్యే ఈ కేంద్రానికి గన్నవరం సమీపంలోని కొండపావులూరు వద్ద స్థలాన్ని కేటాయించగా, గత ప్రభుత్వం ఆ స్థలాన్ని దారిమళ్లించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గుంటూరు జిల్లాలో తాజాగా స్థలాన్ని కేటాయించింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆయుష్ కమీషనర్ డాక్టర్ డి.మంజుల, ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## వైభవంగా ఉషా బహుమతుల పండుగ

**విజయవాడ:** ఉషా సాహితి పత్రికల నేతృత్వంలో జరిగిన బహుమతులు పండుగ విజయవాడ కేబీఎన్ కాలేజీ ఆవరణలో ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉషా ఎడిటర్ ఇన్ చీఫ్ శరత్ చంద్ర అధ్యక్షత వహించారు.

ఉషా నేతృత్వంలో జరిగిన సుజనా ఫౌండేషన్ నవలలు పోటీ, వెలగపూడి సీతారామయ్య కథ నవలలు పోటీ, తటవర్తి భారతి














ప్రపంచం స్థాయి కథల పోటీ, సింగీతం ఘటికా చల రావు తల్లిదండ్రుల స్మారకంగా, తాడికొండ దామోదర్ రావు తన తండ్రి తానికొండ నాగయ్య పేరుతో నిర్వహించిన కథలు పోటీ విజేతలకు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి బహుమతి ప్రదానం చేశారు.

ఇందులో భాగంగా సుజనా నవలలు పోటీ విజేత లకు ఐదు లక్షల వరకు సుజనా బహుమతులు ప్రదానం చేశారు. మిగతా పోటీలకు స్పాన్సర్ చేసిన వెలగపూడి గోపాలకృష్ణ ప్రసాద్, సింగీతం ఘటికా చలరావు.. తానికొండ దామోదర్ బహుమతులు ప్రదానం చేశారు. దరిదాపు తొమ్మిది లక్షల వరకు బహుమతులు ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా ఆ సృజనా నవలల పోటీకి స్పాన్సర్ చేసిన సుజనా చౌదరి మాట్లాడుతూ తెలుగు భాష బతికుండ దానికి సాహిత్యం దోహదపడుతుందని. ఆ దిశగా కృషి చేస్తున్న ఉష పత్రికను ఆయన అభినందిస్తూ ఉషా కోరుకున్నట్టు రాబోయే రోజుల్లో రచయితల పుస్తకాలను ప్రభుత్వం కొనుగోలు చేసేలా కృషి చేస్తానన్నారు.

ఉషా నిలదుక్కోవడానికి తర్వాత సహకారం చేస్తానన్నారు. అదేవిధంగా ఉషా స్థల సేకరణ జరిపితే భవన సర్ ఒక టూ మినిట్స్ నిర్మాణాన్ని కూడా సహకరిస్తాను అన్నారు.

వెలగపూడి గోపాలకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, సాహిత్యాన్ని బతికించుకోవడం సమాజానికి అవసరం అన్నారు. శాసనసభ్యుడు మండల బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ అచ్చు పత్రికలు మాయమవుతున్న ఈ సంధి కాలంలో ఉషా ముందుకు వచ్చి పత్రిక నడపడం ముదా వాహమని, ప్రభుత్వం దృష్టికి రచయితల సమస్యలు తీసుకెళ్తున్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య ప్రసాద్ మాట్లాడుతూ, సాహిత్యం నడుస్తున్న సమాజానికి దర్పణం అని, ఆ దిస్ గా ఉష కృషిచేయడం అభినందనీయ మన్నారు.

సమావేశానికి అధ్యక్షత శరత్ చంద్ర మాట్లాడుతూ.. రాబోయే తరాలు పరీక్షించుకోవడానికి సాహిత్యమే సోపానం అన్నారు. రచయితలకి ఉపయోగ పడేలా ఉషా భవన్ నిర్మాణాన్ని చేపడతాం అన్నారు.

రచయితల డిమాండ్లు పరిష్కారం కోసం కృషి చేస్తారని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట కోటేశ్వరావు హామీ ఇచ్చారు, సభలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉషా లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్స్

ఉషా లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుకి ఎంపిక్కైనవిహారి, సింహ ప్రసాద్, మందా భానుమతి, వసుందర, ప్రముఖ చిత్రకారుడు ఏవిబిస్ ఆనంద్, స్వరమాంత్రికుడు వెంపటి కామేశ్వరరావు, అత్తలూరు విజయలక్ష్మి, జగన్నాథ్ శర్మ వంటి సాహితీ దిగ్గజాలకు ఉషా అవార్డులు ప్రకటించి సన్మానించింది. కాగా వారికి విద్యావేత్త బిఆర్ అంకం, మాజీ శాసన మండలి సభ్యులు వాకాటి నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్ కుమార్, ప్రముఖ పారిశ్రామిత్త కే వెంకటేశ్వర్లు, ప్రమోదిని తదితరులు లైఫ్ టైం నచ్చింది అవార్డు నగదు బహుకరించారు.

ఈ సందర్భంగా కార్యక్రమం సమన్వయం ఉష ఆహ్వాన కమిటీ చైర్మన్ కట్ట రాంబాబు, ప్రముఖ రచయిత్రి కరవధి సరస్వతి, ఉషా ఎడిటోరియల్ యూటర్న్ బోర్డు సభ్యులు నాగ మౌనిక, నాగేశ్వరి, ఉగాది వసంత, సుధారాణి పూడిపెద్ది తదితరులు పాల్గొన్నారు. సభలో 200 మందిపైనే రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రచయితలు పాల్గొన్నారు.

## ఏపీ అభివృద్ధికి కోటి విరాళం ఇచ్చిన నార్నె శాంతారావు

**హైదరాబాద్:** ప్రముఖ పారిశ్రామికవేత్త నార్నె రంగారావు సతీమణి నార్నె శాంతారావు ఏపీ రాష్ట్ర అభివృద్ధి కోసం కోటి రూపాయల చెక్కును, సీఎం చంద్రబాబునాయుడుకు అందించారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బాబుకు, భగవంతుడు మరింత శక్తి ఇవ్వాలని ఆకాంక్షించారు. బాబు బ్రాండ్ ఇమేజీనే ఏపీకి శ్రీరామరక్ష అన్నారు. బాబు నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుందన్నారు. ఈ సందర్భంగా తాము పెంచుతున్న వివిధ రకాల మొక్కలను ఆమె సీఎంకు అందించారు. వాటి ప్రాముఖ్యతను వివరించారు.

కాగా రాష్ట్రాభివృద్ధి కోసం ఏపీకి చెందిన పారిశ్రామికవేత్తలు విరాళాలివ్వాలని, ప్రతి ఒక్కరు నార్నె శాంతారావును ఆదర్శంగా తీసుకోవాలని టీడీపీ తెలంగాణ తెలుగుమహిళ మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి పిలుపునిచ్చారు. జన్మభూమి రుణం తీర్చుకునేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు.




రాష్ట్రాభివృద్ధిపై శ్రద్ధ, చిత్తశుద్ధితో కోటిరూపాయల విరాళం ఇచ్చిన శాంతారావుకు సీఎం చంద్రబాబునాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంపై ఆమె అంకితభావం, చిత్తశుద్ధిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ విశేషాలు, మొక్కల పెంపకం గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. ఏయే శీతోష్ణస్థితిలో ఆ మొక్కలు పెరుగుతాయని ఆరా తీశారు. ఇలాంటివి అమరావతిలో కూడా పెంచాలని బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి నరేష్, అడుసుమిల్లి దీప పాల్గొన్నారు.

10
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, మార్చి 2025 ||

# తెలంగాణలో పెరగనున్న రిజిస్ట్రేషన్ ఛార్జీలు

- ఇప్పటికైతే గడువు పెంచే యోచన లేదన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్పందన కనిపిస్తోందన్న మంత్రి
- భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని వెల్లడి



హైదరాబాద్: ఎల్ఆర్ఎస్‌పై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతానికి ఎల్ఆర్ఎస్ గడువు పెంచే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. ఆశించిన స్థాయిలో స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. అక్రమ లేఅవుట్లను రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్లను సస్పెండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఎవరూ ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో ఎల్ఆర్ఎస్ అమలు చేస్తు న్నామని ఆయన స్పష్టం చేశారు. భూముల రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. భూమికి మ్యాప్ లేని వారికి కూడా సర్వే చేయించి నిర్ధారిస్తామని తెలిపారు. భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని స్పష్టం చేశారు. దాదాపు వెయ్యి మంది సర్వేయర్లను నియమిస్తామని మంత్రి వెల్లడించారు.

# 2029 నాటికి ఏపీలో 20 లక్షల ఉద్యోగాలు!

- ఉద్యోగాల కల్పనకు ప్రతి పాలసీలో సంస్కరణలు!
- సమర్థంగా ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ పోర్టల్
- ఎంఎస్ఎమ్ఈలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం
- మంత్రుల ఉపసంఘం సమావేశంలో మంత్రి లోకేష్



అమరావతి, మహానాడు: రాష్ట్రంలో 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పునరుద్ఘాటించారు. ఉండవల్లి నివాసంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటుచేసిన మంత్రుల ఉప సంఘం రెండో సమావేశం సోమవారం జరిగింది. ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో పాటు వివిధ ఎంవోయూల స్థితిగతులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటివరకు కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా రూ.8,73,220 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా 5,27,824 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంత్రుల ఉపసంఘం ఛైర్మన్ హోదాలో మంత్రి లోకేష్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ పోర్టల్ ను సమర్థంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. భూకేటాయింపులు, అనుమతులకు సంభందించిన అన్ని వివరాలు ట్రాకర్‌లో ఉంచాలన్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ప్రతిబంధకంగా మారిన విధానాల్ని సంస్కరిస్తామని చెప్పారు. ఉద్యోగాల కల్పనకు ప్రతి పాలసీలో సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయంగాను, దేశంలోనూ ఉన్న అన్ని పెద్ద కంపెనీలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన కంపెనీలు మరింతగా విస్తరించేలా వారిలో నమ్మకం కల్పించాలని, వారికి ఇవ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలని అన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపిస్తున్నారు. వారికి అవసరమైన భూకేటాయింపులతో పాటు అనుమతులు, రాయితీలు త్వరితగతిన మంజూరు చేయాల్సివుందన్నారు. ఎంఎస్ఎమ్ఈ రంగంలో పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఎంఎస్ఎమ్ఈలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం. ఐటీఐ, పాలిటెక్నిక్‌ల ద్వారా పరిశ్రమ లకు అవసరమైన మానవ వనరులను అందించాలి. పోర్టుల అభి వృద్ధిపైనా దృష్టి కేంద్రీకరించాలి. టూరిజం రంగంలో పెట్టు బడులు ఆకర్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. మైనింగ్ రంగంలోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఈ రంగంపైనా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఉన్నతాధికారులు అజైయ్ జైన్,ఎన్.యువరాజ్, కాటమనేని భాస్కర్, ప్రవీణ్ కుమార్, సాయికాంత్ వర్మ, ఎమ్.అభిషిక్త్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# హోంమంత్రికి అనితకు శుభాకాంక్షల వెల్లువ

- సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యమయిన నియోజకవర్గ యువత
- ఘనంగా హోంమంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు
- మెగా రక్తదాన,వైద్య శిబిరం ద్వారా 300 మంది రక్తదానం
- పేదలకు దుస్తులు, క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతుల పంపిణీ
- నక్కపల్లి హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో పండగ వాతావరణం
- ఎస్.రాయవరం రేవుపోలవరం తీరంలో ఆకర్షణగా హోంమంత్రి అనిత సైకత శిల్పం



నక్కపల్లి, అనకాపల్లి: హోంమంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు నక్కపల్లిలోని ఆమె క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎస్.రాయవరం రేవుపోలవరం తీరంలో ఆకర్షణగా తీర్చిదిద్దిన సైకత శిల్పం వద్ద ఆమె జన్మదిన వేడుకలు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలోని సోదరుడు అడివిరాజు నేతృత్వంలో మత్స్యకార కుటుంబసభ్యుల మధ్య హోంమంత్రి కేక్ కట్ చేశారు.

ఉదయాన్నే ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి హోంమంత్రి అనిత వేదపండితుల ఆశీర్వచనం పొందారు. నియోజకవర్గం, జిల్లా వ్యాప్తంగా టీడీపీ నాయకులు,కార్యకర్తలు హోంమంత్రి అనిత అభిమానులు కేక్ లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కూటమి నేతలు, నియోజకవర్గ, జిల్లా స్థాయి అధికారులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా జన్మదిన వేడుకల్లో పాల్గొని మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

**హోంమంత్రికి అనితకు శుభాకాంక్షల వెల్లువ**

హోంమంత్రి అనితకు రాష్ట్రవ్యాప్తంగా శుభాకాంక్షల వెల్లువగా మారింది. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహా కేబినెట్ సహచర మంత్రులు ఆమెకు ఫోన్ చేసి, సందేశాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. విజయనగరం శాసన సభ్యులు అతిథి గజపతి స్వయంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరం జిల్లా ఇన్చార్జ్ మంత్రి అయిన హోంమంత్రి అనితకు ఆ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కూడా హోంమంత్రి క్యాంప్ ఆఫీస్ వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ నేతృత్వంలోని పోలీసుల బృందం స్వయంగా కలిసి విషెష్ తెలిపారు. శాసనసభ్యులు, విశాఖపట్నం, అనకాపల్లికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు, ఎమ్మెల్సీలు సైతం హోంమంత్రిని ఫోన్ చేసి విషెస్ తెలిపారు.

హోంమంత్రి అనిత పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోని యువకులు పలు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారు. ఐ టిడిపి,టిఎన్ ఎస్ ఎఫ్,తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేసారు. పెద్దఎత్తున యువకులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

అపోలో ఆసుపత్రి ఆద్వర్యంలో ఉచితవైద్య శిభిరం నిర్వహించగా 300 మంది రక్తదానం చేశారు. పేదలకు మంత్రి అనిత దుస్తులు పంపిణీ చేశారు. ఇటీవల వారంరోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు హోంమంత్రి నగదు బహుమతులు అందజేసి, క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

# రైతుకు ఇదేనా భరోసా?



మొదటి పేజీ తరువాయి..

చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే, పంటలకు సంబంధించి 2023-24 ప్రీమియమ్ కట్టకపోవడంతో ఖరీఫ్ రైతులు నష్టపోయారు. ఆ తర్వాత 2024-25కు సంబంధించిన ప్రీమియమ్ కూడా ఆయన కట్టలేదు. దీన్నే మేము గట్టిగా ప్రశ్నిస్తున్నాం. అసలు ఉచిత పంటల బీమా ఉందా? లేదా? దశల వారీగా ఎత్తేస్తామన్నారు. ఈ ప్రభుత్వం అదే పని చేస్తోందా? చంద్రబాబు పుణ్యాన ఇప్పటికే అనేక పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ధాన్యం రంగు మారింది. అన్ని రకాల పంటలు నష్టపోయాయి. మొక్కజొన్న, జొన్న పంటలకు కూడా భారీగా నష్టం వాటిల్లింది.వరసరగా రెండేళ్ల ఖరీఫ్ సీజన్‌లో అదే జరిగింది. ప్రభుత్వం వెంటనే మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. పంటలకు ఇన్సూరెన్స్ కట్టాలి. ఈ%-%క్రాప్ పక్కాగా నమోదు చేయాలి. ప్రతి రైతు పంటల వివరాలు ఈ%-%క్రాప్ కింద నమోదు చేసి, నష్టం జరిగితే వారికి ఇన్సూరెన్స్ వచ్చేలా చూడాలి. ఎవరూ ఇన్సూరెన్స్ కట్టలేదన్న పరిస్థితి ఉత్పన్నం కాకూడదు.

రైతులకు పెట్టుబడి సాయం కూడా ఇవ్వడం లేదు. గతంలో మా ప్రభుత్వ హయాంలో రూ.13,500 ఇచ్చాం. చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే రూ.26,000 ఇస్తానన్నాడు. కానీ, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇంకా సున్నా వడ్డీ పంట రుణాలకు మంగళం పాడారు. రైతులకు సున్నా వడ్డీ మొత్తం చెల్లించలేదు.

పులివెందులలో అరటి సాగు ఎక్కువ. రాష్ట్రంలో నెంబర్ వన్. ఆ రైతులకు మేలు చేయడం కోసం ఇక్కడ రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేశాం. ఎన్నికలకు ముందే దాన్ని ప్రారంభించాం. కానీ, ఈ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించి, టెండర్ పిల్చి యూజర్ ఏజెన్సీకి అప్పగించడం లేదు. అంత కపటప్రేమ రైతులపై ఉంది. ఈ కోల్డ్ స్టోరేజీ సామర్థ్యం 500 మెట్రిక్ టన్నులు.

దాన్ని టెండర్ ద్వారా యూజర్ ఏజెన్సీకి అప్పగిస్తే రైతులకు మేలు జరిగేది. కానీ, ఆ పని చేయకుండా ఈ కోల్డ్ స్టోరేజీని వాడుకోకుండా వదిలేశారు. ఇప్పుడు యూజర్ ఏజెన్సీ ఉండి ఉంటే, వారు పంట కొనుగోలు చేసేవారు. మరోవైపు రైతులు తమ పంటను ఇక్కడ దాచుకునే వీలుండేది.

రాష్ట్రంలో వర్షాలు, ఈదురుగాలులలో ఇప్పటికే పంటలకు తీవ్ర నష్టం జరగ్గా, మరోవైపు ధరలు కూడా దారుణంగా పడిపోయాయి. నెల క్రితం రూ.26వేల ధర ఉంటే, ఇప్పుడు రూ.9 వేలకు పడిపోయింది. అయినా కొనుగోళ్లు లేవు. ఇంకా కొన్ని చోట్ల రూ.6 వేలకు పడిపోయింది.ప్రభుత్వం ఎక్కడా రైతును పట్టించుకోవడం లేదు. మిర్చిది అదే పరిస్థితి. ధాన్యం కొనుగోలుదీ అదే పరిస్థితి. టన్ను ధాన్యంలో రైతులు టన్నుకు రూ.300 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారు. మిర్చి రూ.11,800 కు కొంటామన్నారు. ఒక్క కేజీ కూడా కొనలేదు. పెసరు, శనగలు, మినుములు, కందులు.. ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. గతంలో చీనీ పంటకు వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో టన్నుకు లక్ష వరకు వచ్చింది. స్యూట్ (కమిషన్) లేకుండా రైతులకు మేలు చేయగా, ఈరోజు అదే ధర కేవలం రూ.23 వేలు, రూ.18 వేలు, రూ.15 వేలు మాత్రమే.

4 వేల ఎకరాల రైతులకు ఒకటే భరోసా ఇస్తున్నాను. ప్రభుత్వంపై ఒత్తిడి కోసమే నా ఈ పర్యటన. చంద్రబాబునాయుడు కచ్చితంగా ఇక్కడి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఇన్సూరెన్స్ సొమ్ము కూడా రావాలి. అది రాకపోతే, వచ్చేది మన ప్రభుత్వమే.

చూస్తుండగానే ఏడాది గడిచిపోయింది. మూడేళ్లు ఓపిక పట్టండి. వచ్చేది మన ప్రభుత్వమే. మన ప్రభుత్వం ఏర్పడగానే నెల రోజుల్లోనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం. అలాగే రైతులకు రాని ఇన్సూరెన్స్ కూడా కల్పిస్తాం. ప్రతి రైతు ముఖంలో సంతోషం కనిపించేలా చేస్తాం.

అవే కాకుండా, ప్రతి రైతుకు 2023లో ఇచ్చినట్లుగా రూ.50 వేలు ఇస్తాం. ఇది ప్రతి రైతుకు భరోసా ఇస్తూ చెబుతున్నానంటూ, పార్టీ తరపున కూడా రైతులకు సాయం చేసేందుకు ప్రయత్నిస్తామని వైయస్ జగన్ వివరించారు.

# సహాయక చర్యల్లో వేగం పెంచండి

మొదటి పేజీ తరువాయి..

నిర్వహణ విభాగం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా ముఖ్యమంత్రికి వివరించారు. కేంద్ర రాష్ట్రాలకు చెందిన వివిధ విభాగాలతో పాటు ప్రైవేటు సంస్థలన్నీ కలిపి 25 ఏజెన్సీలు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయని చెప్పారు.

మొత్తం 700 మంది సిబ్బంది ఈ ఆపరేషన్ లో నిమగ్నమైనట్లు చెప్పారు. సొరంగంలో కూలిన రాళ్లు, టీబీఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తున్నామని, ఎప్పటికప్పుడు అక్కడ పేరుకున్న మట్టి, రాళ్ల దిబ్బలు, పూడిక, ఊట నీటిని బయటకు తొలగిస్తున్నామని చెప్పారు. రెస్క్యూ ఆపరేషన్ కళ్లకు కట్టించేలా ప్రమాదం జరిగిన రోజున, ఇప్పుడున్న పరిస్థితుల ఫోటోలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రదర్శించారు. ఇన్లెట్ వైపు నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా సాగుతోందని అధికారులు వివరించారు.

ప్రమాదం జరిగిన ప్రాంతంలో 30 మీటర్లు అత్యంత ప్రమాదకర జోన్‌గా గుర్తించి నట్లు చెప్పారు. జీఎస్ఐ, ఎన్జీఆర్ఐ శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాల్సి ఉంటుందనే అభిప్రాయం వెలిబుచ్చారు. ప్రమాదానికి గురైన కార్మికుల ఆచూకీ కనుక్కునేందుకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ఈ ఆపద సమయంలో చేపట్టాల్సిన అత్యవసర పనులకు కేంద్రం నుంచి అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.

ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాదం జరిగింది. ఎనిమిది మంది కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు.

వీరిలో గుర్ ప్రీత్ సింగ్ మృతదేహం మార్చి 9వ తేదీన లభ్యమైంది. మిగతా కార్మికులను గుర్తించేందుకు ఆపరేషన్ కొనసాగించాలని, అవసరమైన అన్ని ప్రత్యామ్నాయాలను అనుసరించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎక్స్పర్ట్ కమిటీ సూచనల మేరకు పనులు కొనసాగించాలని అన్నారు.

తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఎన్జీఆర్ఐ, జీఎస్ఐ, సింగరేణి, హైడ్రా, ఫైర్ సర్వీసెస్ ప్రతినిధులు, ఎస్ఎల్బీసీ పనులు చేపడుతున్న కాంట్రాక్టు కంపెనీ ఎండీ పంకజ్ గౌర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# గవర్నర్ నజీర్‌కు స్వాగతం పలికిన ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని

వైజాగ్: ఐపీఎల్ లీగ్‌లో భాగంగా సోమవారం వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ క్రికెట్ మ్యాచ్ ను వీక్షించేందుకు విచ్చేసిన గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎసిఎ కార్యదర్శి రాజ్యసభ ఎంపి సానా సతీష్, ఎసిఎ కోశాధికారి దండమూడి శ్రీనివాస్‌లతో కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికి జ్ఞాపికను కూడా బహుకరించారు. అనంతరం గవర్నర్ దంపతులతో కలిసి క్రికెట్ మ్యాచ్ వీక్షించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు వచ్చిన గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కు ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సోషల్ మీడియా ద్వారా దన్యవాదములు తెలిపారు.

# బీచ్‌లలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తేనే బ్లూ ఫ్లాగ్!

- ఏపీటీడీసీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

విశాఖపట్నం, మహానాడు: బ్లూ ఫ్లాగ్ బీచ్ ప్రధానంగా ఉన్నత ప్రమాణాలను నిర్వహించడం ద్వారా ఇతర దేశాల నుండి పర్యాటకులను ఆకర్షిస్తుంది. స్థాని కులు




ఎలా వస్తున్నారో, బయటి దేశాల నుండి వచ్చేవారికి ఎలాంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో అనేది కీలకం. ఇక్కడ భద్రత, పర్యావరణ శుభ్రత, ప్రమాణాలు సక్రమంగా ఉంటేనే విదేశీ పర్యాటకులు ఆకర్షితులవుతారు. ఈ ప్రమాణాలను కాపాడుకోవాలని ఏపీటీడీసీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ఇక్కడి రుషికొండ బీచ్‌లో బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. భారతదేశంలో 13 బ్లూ ఫ్లాగ్ బీచ్లలో ఇదీ ఒకటి. నేను గత డిసెంబర్ 26, 27, 29 తేదీల్లో ఈ బీచ్ను సందర్శించాను. కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. ముందుగా గుర్తించిన కొన్ని లోపాల వల్ల కొంత ఇబ్బంది ఎదురైంది. కానీ, అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకున్నారు. డిసెంబర్ 28న నేను చూసిన దృశ్యాలకు, ఇప్పటికి (జనవరి-మార్చి) మధ్య గల వ్యత్యాసం చాలా గమనిం చదగ్గది. బీచ్ను మరింత మెరుగుపరిచారు. ఈ ప్రమాణాలను కొనసాగించాలి. గత ప్రభుత్వం కాలంలో కొన్ని పొరపాట్లు జరిగాయి. వాటిని సరిదిద్దడంలో కొంత ఆలస్యం జరిగింది. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారాయి. స్థానిక నాయకులు, ప్రజలు కూడా తమ సహకారం అందించాలి. బ్లూ ఫ్లాగ్ బీచ్ నిర్వహణలో కొన్ని తాత్కాలిక ఇబ్బందులు ఉండవచ్చు, కానీ దీర్ఘకాలిక లాభాల కోసం కొంత రాజీ పడాలి. ప్రజల జీవన ప్రమాణాలు, వారి సౌకర్యాలు ప్రభావితం కాకుండా చూసుకోవడం ముఖ్యమని బాలాజీ అన్నారు.



# ఇమామ్ మౌజన్‌లకు ఘన సత్కారం

నరసరావుపేట, మహానాడు: పట్టణంలోని 24వ వార్డు నూర్ మసీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అరవింద బాబు పాల్గొన్నారు. అనంతరం 32వ వార్డు బరంపేట మదీనా మసీద్ లో ఇఫ్తార్ దువా కార్యక్రమంలో పాల్గొని ఇమామ్ మౌజన్ లను సత్కరించి, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముస్లిం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'సారథు'లతోనే టీడీపీ బలోపేతం

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మహానాడు: పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక వద్ద సోమవారం సత్తెనపల్లి పట్టణ, సత్తెనపల్లి రూరల్ మండల బూత్ ఇన్‌ఛార్జీలకు, నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుటుంబ సాధికార సారథులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.



ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారథి ఉంటారని, వారికి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి కుటుంబ సాధికార సారథులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

11

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, మార్చి 2025




## డ్రగ్స్ రహిత సమాజం కోసం నిర్మించిన "అభినవ్"

"ఆదిత్య", "విక్రమ్స్ డ్రీమ్", "డాక్టర్ గౌతమ్" వంటి సందేశాత్మక బాలల చిత్రాలతో పసి మనసుల్లో మంచి నాటే ప్రయత్నం చేసి ఎంతోమంది పిల్లల, తల్లిదండ్రుల ప్రశంసలతో పాటు జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ బ్యానర్ పై రూపొందిస్తున్న మరో బాలల చిత్రం 'అభినవ్'. ఈ చిత్రంలో సమ్మెట గాంధీ, సత్య ఎర్ర, మాస్టర్ గగన్, గీతా గోవింద్, అభినవ్, చరణ్, బేబీ అక్షర కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాను చిల్డ్రన్స్ డే సందర్భంగా నవంబర్ 14న రిలీజ్ చేయబోతున్నారు.

ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శక, నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ – మన సమాజానికి జాఢ్యంలా పట్టుకున్న డ్రగ్స్ భూతం విద్యార్థులనూ వదలడం లేదు. డ్రగ్ మాఫియా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మన దేశాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తోంది. ఇందులో అంతర్జాతీయ కుట్ర కోణం కూడా ఉండొచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి మాఫియా బాగా పెరిగింది. స్వాతంత్ర్య సమరయోధుడైన తన తాతయ్య నారాయణరావు స్ఫూర్తితో అభినవ్ అనే సాహస బాలుడు ఈ గంజాయి మాఫియా ఆట ఎలా కట్టించాడు అనేది ఈ చిత్రంలో చూడబోతున్నారు. తన స్నేహితులతో కలిసి అభినవ్ చేసిన సాహసాలు ఆకట్టుకుంటాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు డ్రగ్స్ రహిత సమాజం కోసం సినిమా వాళ్లు చిన్న వీడియో చేయాలని కోరారు. నేను డ్రగ్స్ రహిత సమాజం కోసం నా వంతుగా ఈ సినిమాను నిర్మించి దర్శకత్వం వహించాను. డ్రగ్ మాఫియా మన గ్రామీణ ప్రాంతాల్లోనూ బాగా విస్తరించింది. ఎన్ సీసీ, స్పోర్ట్స్, యోగ, ధ్యానం నేర్చుకోవడం ద్వారానే పిల్లలు ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండగలరు. మన దేశం ఆర్థికంగా వెనకబాటుకు పిల్లల్లో అక్షరాస్యత లేకపోవడం కూడా కారణం. పిల్లలను బాగా చదివించడం ద్వారా మన దేశాన్ని అగ్రగామిగా నిలపవచ్చు. ఇలాంటి అంశాలన్నీ అభినవ్ చిత్రంలో చూపిస్తున్నాం అన్నారు.

నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్'లో HIT ఆఫీసర్‌గా ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. టీజర్ నాని క్యారెక్టర్ ని ఫెరోషియస్ అవతార్ లో ప్రజెంట్ చేసింది. ఈ చిత్రానికి డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. వాల్ పోస్టర్ సినిమా, నాని యూనిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ సినిమా మ్యూజికల్ జర్నీ ఫస్ట్ సింగిల్ – ప్రేమ వెల్లువ రిలీజ్ చేయడంతో ప్రారంభమైయింది. మెలోడీ మాస్ట్రో మిక్కీ జె మేయర్ జంట నాని, శ్రీనిధి శెట్టిల అందమైన ప్రేమ ప్రయాణాన్ని ప్రజెంట్ చేసే రొమాంటిక్ బల్లాడ్‌ను కంపోజ్ చేశారు. నాని ప్రారంభంలో ఇంటెన్స్, దూకుడు స్వభావం వ్యక్తి. శ్రీనిధి రాకతో సాఫ్ట్ గా మారుతాడు. సాంగ్ ఆర్కెస్ట్రేషన్ అద్భుతంగా వుంది. లీడ్ పెయిర్ ఎమోషన్ ని బ్యూటీఫుల్ గా చూపించింది. సిడ్ శ్రీరామ్ మ్యాజికల్ వోకల్స్ పాటకు మరింత మ్యాజిక్ ని యాడ్ చేసింది. నూతన మోహన్ వోకల్స్ సాంగ్ కు కంప్లీట్ నెస్ తీసుకొచ్చింది. లిరిక్ రైటర్ కృష్ణకాంత్ భావోద్వేగాలను అందంగా పొయిటిక్ గా ఎక్స్ ప్రెస్ చేసే సాహిత్యం రాశారు. బీచ్ లీడ్ పెయిర్ ప్రేమకు సాక్షిగా కనిపించడం అద్భుతంగా వుంది. తుపాకీ ఆకారంలో బ్రిడ్జ్, వంతెన చివర్లో గులాబీ డిఫరెంట్ వ్యక్తిత్వాలకు మెటాఫర్ గా నిలిచింది. నాని శ్రీనిధికి దగ్గరగా రావడం, ముద్దు పెట్టిన రొమాంటిక్ గెస్చర్ లో సాంగ్ కి ఫినిషింగ్ ఇవ్వడం మెమరబుల్ గా వుంది.

## 'హిట్: ది 3rd కేస్' రొమాంటిక్ బల్లాడ్





## శివ బాలాజీ, మధుమితల 'గోదారికే సోగ్గాన్నే'

విష్ణు మంచు ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలోని అవా మ్యూజిక్ బ్యానర్‌పై శివ బాలాజీ, మధుమిత సంయుక్తంగా నటించిన జానపద గీతం 'గోదారికే సోగ్గాన్నే'. రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ పాటను విడుదల చేశారు. ఈ గీతం విడుదల సందర్భంగా శనివారం నాడు శివ బాలాజీ, మధుమిత మీడియాతో ముచ్చటించారు. ఈ క్రమంలో శివ బాలాజీ మాట్లాడుతూ .. 'ఈ పాటలో కంటెంట్ 8 నిమిషాలు ఉంటుంది. పాటలోనే కథ మొత్తం చెప్పాలి. ఈ కాన్సెప్ట్‌కి మ్యూజికల్ నెరేషన్ అని పేరు పెట్టాను. ముందుగా మేం నటిస్తామని అనుకోలేదు. ఈ కాన్సెప్ట్ నా వద్దకు వచ్చింది. ఆ తరువాత మధుమిత ప్రాజెక్ట్‌లోకి వచ్చారు. మేం ఇద్దరం సింగిల్ టేక్‌లో చేశాం. సెట్స్ మీద చాలా ఇంప్రోవైజ్ చేశాం. ఏ షాట్‌కి కూడా కష్టపడలేదు. ఈ పాటకు రెండు క్లైమాక్స్ ప్లాన్ చేశాం. పాట అద్భుతంగా వచ్చింది. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

మధుమిత మాట్లాడుతూ .. 'సోషల్ మీడియాలోని ఇన్ ఫ్లూయెన్సర్ టాలెంట్‌ను మరింతగా బయటకు తీసుకు రావాలనే ఉద్దేశంతో ఈ మ్యూజికల్ ఆల్బమ్స్‌ను స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో నా వద్దకు ఈ పాట వచ్చింది. కాన్సెప్ట్ నాకు చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. జంటగా మమ్మల్ని అందరూ ప్రేమిస్తుంటారు. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఇలా పాటతో జంటగా అందరి ముందుకు రాబోతున్నాం. ఇందులో మాట్లాడిన గోదారి యాస కూడా అద్భుతంగా అనిపిస్తుంది. అందరినీ ఆకట్టుకునేలా ఈ పాట ఉంటుంది' అని అన్నారు.

## ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'

### - డైరెక్టర్ వెంకీ కుడుముల

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

### రాబిన్‌హుడ్ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?

భీష్మ సినిమా తర్వాత చిరంజీవి గారి కోసం ఒక కథ అనుకున్నాను. ఆయనకి ఫస్ట్ ఐడియా చెప్తే చాలా ఎక్సైట్ అయ్యారు. నేను చిరంజీవికి ఫ్యాన్ బాయ్ ని. చాలా అద్భుతంగా ఉండాలని స్టోరీ, స్క్రీన్ ప్లే డెవలప్మెంట్ కి చాలా సమయం తీసుకుని చేశాను, అయితే ఎక్కడో ఓ దగ్గర చిరంజీవి గారిని సాటిస్ఫై చేయలేకపోయాను.

మేము అనుకున్నలాగా అది అవ్వలేదు. మరో కథతో వస్తానని చెప్పాను. తర్వాత నితిన్ అన్నని కలిశాను. నేను హీరోని బట్టి కథ రాస్తాను. రాబిన్‌హుడ్ ఐడియా ముందే వుంది. నితిన్ అన్నతో ఫిక్స్ అయ్యాక ఆయనకి తగ్గట్టుగా కథని మలిచాను.

### భీష్మ తర్వాత నితిన్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

భీష్మ సినిమాతో మా మధ్య కంఫర్టబుల్ జర్నీ వచ్చింది. నేను అంతకుముందే అ ఆ సినిమాకి అసోసియేట్ డైరెక్టర్ గా పని చేశాను. అప్పటినుంచి నితిన్ అన్నతో మంచి పరిచయం ఉంది. రాబిన్‌హుడ్ జర్నీ కూడా వండర్‌ఫుల్ గా జరిగింది.

### ఇందులో హీరో క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?

ఇందులో హీరో మాన్యుపులేటర్. ఫిజికల్ స్ట్రెంత్ కంటే మెంటల్ స్ట్రెంత్ స్ట్రాంగ్ అని నమ్మే పర్సన్. సినిమాల్లో ఫస్ట్ 20 మినిట్స్ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ చేయడానికి రకరకాల గెటప్స్ అలరిస్తాయి. 20 నిమిషాల తర్వాత కథ మారిపోతుంది. చాలా డిఫరెంట్ గా ఉంటుంది. ఈ సినిమానితిన్ గారి కెరీర్ లో, నా కెరీర్ లో బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది. సినిమా అంతా రెగ్యులర్ ఇంట్రవెల్స్ లో ఫన్ ఉంటుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ ఎంటర్టైనర్ ఇది.

### డేవిడ్ వార్నర్ పాత్ర గురించి ?

ఇందులో ఒక క్యామియో రోల్ ఇంటర్నేషనల్ స్టార్ చేస్తే బాగుంటుందని అనుకున్నాను. నిర్మాతలు ఎవరని అడిగినప్పుడు డేవిడ్ వార్నర్ అని చెప్పాను. నాకు క్రికెట్ చాలా ఇష్టం. అలాగే డేవిడ్ వార్నర్ ఆట కూడా ఇష్టం. అయితే ఇది సాధ్యమవుతుందని అనుకోలేదు. నిర్మాత రవి గారు చాలా సీరియస్ గా ట్రై చేసి మీటింగ్ అరేంజ్ చేశారు. నేను చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. వార్నర్ ని ఢిల్లీలో కలిసి ప్రజెంటేషన్ ఇచ్చాను. ఆయన కూడా చాలా ఎక్సైట్ అయ్యారు.

వార్నర్ ఫ్యామిలీ మెన్. ఆయన పిల్లల్ని ఎంటర్‌టైన్ చేయడానికి రీల్స్



స్టార్ట్ చేయడం మొదలు పెట్టారు. అది అలా కంటిన్యూ అయిందని చెప్పారు. ఆయన చాలా కాన్ఫిడెంట్ గా యాక్ట్ చేశారు. ఆయనకి ఆ కాన్ఫిడెన్స్ ఉండడం వల్లే రీల్స్ కూడా అంత అద్భుతంగా చేయగలిగారు.

### రాజేంద్రప్రసాద్ క్యారెక్టర్ గురించి?

ఈ సినిమాలో రాజేంద్ర ప్రసాద్ ది చాలా ఇంపార్టెంట్ రోల్. ఆయన సెక్యూరిటీ ఏజెన్సీ నడుపుతుంటారు. ఆయన్ని హీరో మాన్యుపులేట్ చేసి ఓ సీరియస్ వరల్డ్ లోకి తీసుకెళ్తాడు. ఆయన అమాయకంగా అందులో ఇరుక్కుపోతాడు. ఈ క్యారెక్టర్ రాసినప్పుడు నుంచి ఆయనే కనిపించారు.

### శ్రీలీలా క్యారెక్టర్ ఎలా ఉంటుంది ?

టాలెంట్ ఉండడం వేరు. టాలెంట్ ఉందని ఊహించుకోవడం వేరు. ఇందులో శ్రీలీల క్యారెక్టర్ రెండో టైపు(నవ్వుతూ) వెరీ ఇంటలెక్చువల్ అనుకునే అమ్మాయి. చాలా ఫన్నీగా ఉంటుంది. ఆ క్యారెక్టర్ లో చాలా ఎంటర్‌టైన్మెంట్ ఉంటుంది.



## 'కన్నప్ప' ప్రయాణంతో శివ భక్తుడిగా మారిపోయాను

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై డా. మంచు మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.

ఈ మూవీని ఏప్రిల్ 25న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కన్నప్ప టీం పాల్గొంది. ఈ కార్యక్రమంలో విష్ణు మంచు మాట్లాడుతూ.. 'నేను మామూలుగా ఆంజనేయ స్వామి భక్తుడ్ని. కానీ కన్నప్పతో ప్రయాణం ప్రారంభం అవ్వడంతో శివ భక్తుడిగా మారిపోయాను. కన్నప్ప సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రభాస్ పాత్రను ఎంత ఊహించుకున్నా.. అంతకు మించి అనేలా ఉంటుంది. కన్నప్ప ప్రయాణంలో నేను ఎంతో నేర్చుకున్నాను. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా కన్నప్ప భారీ ఎత్తున రిలీజ్ కాబోతోంది' అని అన్నారు.

## 'ఓ భామ అయ్యో రామ' టీజర్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఎంటర్‌టైన్‌చేయనున్న ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా నిర్మాత హరీష్ మాట్లాడుతూ " ఈ సినిమా చేసిన నా టెక్నిషియన్స్, ఆర్టిస్ట్‌లు ఎంతో సపోర్ట్ చేసి మంచి ప్రొడక్ట్‌ను తీసుకొచ్చారు.
బెస్ట్ క్వాలిటీ సినిమా ఇవ్వబోతున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144